పుచ్చలపల్లి సుందరయ్య ఆదర్శప్రాయుడు

విశాలాంధ్ర - రాయచోటిటౌన్: కామ్రేడ్ పుచ్చల పల్లి సుందరయ్య 39వ వర్ధంతి సందర్భంగా ఆదివారం నాడు రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రి నందు, ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుక్కే విశ్వనాథ్ నాయ,ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి, లంబాడా పోరాట సమితి జాతీయ నాయకులు శంకర్ నాయక్,లు కలసి.. రోగులకు బెడ్డు పండ్లు పంపిణీ చేశారు. ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుక్కే విశ్వనాథ్ నాయక్ మాట్లాడు తూ.. కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య కమ్యూనిస్టుల కు ఆదర్శప్రాయుడని , స్వాతంత్ర సమరయోధుడని, దక్షిణ భారతదేశంలోనే కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత అని, వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట సారధిని, సైకిల్పై పార్లమెంట్కు వెళ్లిన నేత అని, కమ్యూ నిస్టు గాంధీగా పేరుగాంచిన వారిని కొనియాడారు. యావద్దేస్తేనే ప్రజా ఉద్యమాలకు పార్టీకి పీడిత ప్రజలకు పంపిణీ చేసిన ఎర్రజెండా ముద్దుబిడ్డ కామ్రేడ్ పుచ్చల పల్లి సుందరయ్య అని తెలిపారు. నిజాయితీపరుడుగా మచ్చలేని మహ నీయుడు అని ఈ తరం కమ్యూనిస్టుల కు యువతకు పుచ్చలపల్లి సుందరయ్య ఆదర్శమని తెలిపారు.

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

సోమవారం 20, మే 2024 | 8 పేజీలు

జోరుగా క్రికెట్ బెట్టింగ్ !

పెడదోవ పడుతున్న యువత- టెక్నాలజీని వాడుకుంటూ పందేలు- రోజుకు రూ.లక్షల్లో చేతులు మారుతున్న వైనం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఎర్రగుంట్ల ప్రాంతంలో చాపకింద నీరులా క్రికెట్ బెట్టింగ్ విస్తరిస్తోంది. ఎక్కడికక్కడ గుట్టుచప్పుడు కాకుండా జోరుగా క్రికెట్ బెట్టింగ్ సాగుతోంది. ప్రధానంగా యువత ఈ ఉచ్చులో పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. లక్షలాది రూపాయలు బెట్టింగ్ కాసి జేబులు గుల్ల చేసుకుం టున్నారు. కొందరైతే తమ వద్ద ఉన్న బంగారు వస్తువులను తాకట్టు పెట్టి బెట్టింగ్లకు పాల్పడుతుం డడం విస్మయం కలిగిస్తోంది. ఎర్రగుంట్ల, చిలమకూరు, ఆర్టీపీపీ, పోట్లదుర్తి తదితర ప్రాంతాలలో క్రికెట్ బెట్టింగ్ జోరుగా సాగుతోందని తెలుస్తోంది. ఐపీఎల్ మ్యాచ్లు ప్రస్తుతం కొనసాగుతున్నాయి. పోలీసులు ఎన్నికల విధులలో ఉండడంతో బెట్టింగ్ రాయుళ్లు చెలరేగిపోతు న్నారు. కొందరు బెట్టింగ్ రాయుళ్లు పోలీసుల కళ్లు గప్పి పట్టుబడిన ప్రాంతాల్లో కాకుండా వేరే చోట్ల మకాం మార్చి బెట్టింగ్కు పాల్పడుతున్నారు. క్రికెట్ బెట్టింగ్ గుట్టుగా సాగిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. సోషల్ మీడియా టెక్నాలజీ కూడా తగినంతగా అందుబాటులో ఉండడం బెట్టింగ్ రాయుళ్లకు మరింత కలసివస్తోంది. ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్లకు సంబం ధించి ఆయా ప్రాంతాల్లో పెద్ద ఎత్తున బెట్టింగ్ సాగుతోందని వినికిడి.

టెక్నాలజీని వాడుకుంటున్న బెట్టింగ్ రాయుళ్లు: టెక్నాలజీని క్రికెట్ బెట్టింగ్ రాయుళ్లు తమకు అనుగుణంగా మార్చు కుంటున్నారు. వాట్సప్, ఫేస్బుక్కుల్లో మెసేజ్ల ద్వారా వివిధ రకాలు కోడ్లను (ఎవరికీ అనుమా నం రాకుండా) అనుసరించి బెట్టింగ్ కాస్తున్నారు. వాట్సప్ మెసేజ్లు పెట్టిన తరువాత వెంటనే అవతలి వ్యక్తికి సమాచారం అందగానే బెట్టింగ్ నిర్వాహకులు నిర్ధారణ చేసుకొని దాన్ని ఉపయోగించుకుంటున్నారు. ఇలా పలు రూపాలుగా టెక్నాలజీని క్రికెట్ బెట్టింగ్ రాయుళ్లు వాడుకుంటున్నా రు. దీంతో పోలీసులకు కూడా వారిని పట్టుకోవడం కష్టమవుతోందని ఆ వర్గాల సమాచారం.

వివిధ పేర్లతో: క్రికెట్ బెట్టింగ్లో పోలీసులకు ఆచూకీ ఏమాత్రం దొరకకుండా బెట్టింగ్ రాయుళ్లు జాగ్రత్త పడుతున్నారు. మ్యాచ్కు మొదట బ్యాటింగ్ తీసుకున్న టీమ్ను ప్లేయింగ్ అని..రెండవ బ్యాటింగ్ తీసుకున్న టీమ్ను ఈటింగ్ అని సంబోదిస్తారు. పందేలు కాసేవారు సమానంగా పందెం కాసేటప్పుడు బోర్డు 90గా సంబోదిస్తున్నారు. బోర్డు 60, బోర్డు 70గాని అంటే పందెం కాసిన టీమ్ గెలిస్తే రూ.700, అదే ఓడితే రూ.1000 చెల్లించాల్సి ఉంటుంది. ఓవర్కు ఇన్ని పరుగులు సాధిస్తారని కాసే పందేన్ని ఫ్యాన్సీ పందెంగా బెట్టింగ్రాయుళ్లు పిలుస్తుంటారు. ఆటలో మొదటి ఆరు ఓవర్ల (పవర్ ప్లే)లో ఇన్ని పరుగులు సాధిస్తారు..10 ఓవర్లకు ఇన్ని పరుగులు, 20 ఓవర్లకు ఇన్ని పరుగులు సాధిస్తారని ఎక్కువ పందేలు కడుతుంటారు. కొందరైతే ఓవర్ టు ఓవర్..ఇంకొందరు బాల్ టు బాల్ ప్రకారం కూడా పందెం కాస్తుంటారు. మ్యాచ్ ప్రారంభం నుంచి ముగిసేంత వరకు క్రికెట్ బెట్టింగ్ మాత్రం రసవత్తరంగా సాగుతుందని కొందరు రాయుళ్లు చర్చించుకోవడం గమనార్హం.

అంతా అరచేతిలోనే: బెట్టింగ్ వ్యవహారమంతా సెల్ఫోన్ ద్వారానే సాగుతోంది. ఎక్కడా బయట గుంపులుగా లేకుండా ఇళ్లలో నుంచి ఎవరికి వారు ఫోన్లో చాటింగ్ చేసుకుంటూ గ్రూప్ కాల్స్ మాట్లాడుకుంటూ బెట్టింగ్కు పాల్పడుతున్నారు. కొందరు ప్రధాన నిర్వాహకులు ప్రత్యేక సాఫ్ట్వేర్ను రూపొందించి ఇతర బుకీలకు ఇస్తున్నారు. ఆ యాప్ల ద్వారా గుట్టుచప్పుడు కాకుండా క్రికెట్ బెట్టింగ్ రూ.లక్షల్లో ఈ ప్రాంతంలో సాగుతోందని సమాచారం. ఆర్థిక లావాదేవీలు కూడా ఆన్లైన్లోనే సాగిస్తుండడంతో పోలీసులకు అంతుచిక్కనట్లు సమాచారం.

ముగిసిన బ్రహ్మంగారి ఆరాధన ఉత్సవాలు

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: కాలజ్ఞానకర్త శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆరాధన గురు పూజ మహోత్సవాలు ఈనెల 14 నుండి 19 వరకు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రతిరోజు బ్రహ్మంగారికి సుప్రభాతసేవలు, అభిషేకాలు కుంకుమార్చనలు కార్యక్రమాలతో పాటు ప్రతిరోజు గ్రామోత్సవం భక్తుల మధ్య అంగరంగ వైభవంగా ఆలయ మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి ఆధ్వర్యంలో ఆలయ ఫిట్ పర్సన్, జిల్లా దేవదాయ శాఖ కమిషనర్ శంకర్ బాలాజీ పర్యవేక్షణలో ఆరాధన గురుపూజ మహోత్సవాలను విజయవంతం చేశారు. ఆరు రోజులు పాటు అంగరంగ వైభవంగా వివిధ రాష్ట్ర నలుమూలల నుండి వచ్చిన భక్తులకు ప్రత్యేకంగా వసతులు ఏర్పాట్లు చేసి దర్శనానికి వెళ్లే భక్తులకు ప్రత్యేకంగా క్యూ లైన్ లో భక్తులకు మజ్జిగ, మంచినీరు వేసవిని ఉద్దే శించి చలువ పందిళ్లు, ఎయిర్ కూలర్స్ ఏర్పాట్లు చేసి బ్రహ్మంగారి రథోత్సవాన్ని భక్తుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. అం దులో భాగంగానే ఉదయం తెల్లవారుజాము నుండి సుప్రభాత సేవలు, అభిషేకాలు వివిధ కార్యక్రమాలతో పాటు మహా ప్రసాద నైవేద్యంతో భక్తులకు అందజేపించారు. ఈ ఉత్సవాలకు ప్రత్యేకంగా ఆహ్వానంగా వచ్చిన జిల్లా ఉపాధి హామీ, డ్వామా పిడి యాద భూషణ్ రెడ్డి, బద్వేల్ ఆర్డిఓ వెంకటరమణ, మైదుకూరు డిఎస్పి వెంకటేశ్వర్లు, బ్రహ్మంగారి మఠం తాహశీల్దార్ శ్రీనివాసులు, మండల అభివృద్ధి అధి కారి శివ మల్లేశ్వరప్ప, అగ్నిమాపక ఇన్చార్జి అధికారి వెంకట రమణ, మైదుకూరు రూరల్ సిఐ శ్రీనాథ్ రెడ్డి వివిధశాఖ అధికారులు సహాయ సహకారా లతో ఉత్సవాలు విజయవంతం అయ్యాయని పేరు పేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈశ్వర్ దేవి ఆలయంలో ప్రత్యేక ఆరా ధన గురు పూజ మహోత్సవాల సందర్భంగా ఉత్సవాలు విజయవం తంగా ఆలయ మఠాధిపతులు శ్రీ వీర శివకుమార్ స్వామి ఆధ్వర్యంలో ఆలయ కార్యనిర్వాకుల అధికారి పర్యవేక్షణలో విజయవంతంగా చేశారు.

డిఎస్పి పర్యవేక్షణలో ఉత్సవాలు విజయవంతం

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: ప్రముఖ పుణ్యక్షేత్రమైన వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆరాధన గురుపూజ మహోత్సవాలను అంగరంగ వైభవంగా విజయ వంతంగా చేయడం జరిగింది. మైదుకూరు డిఎస్పి వెంకటేశ్వర్లు, మైదుకూరు రూలర్ సిఐ శ్రీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో బ్రహ్మం గారి ఆరాధన గురు పూజ మహోత్సవాలు ఆరు రోజులు పాటు భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీస్ బందోబస్తు వివిధ రాష్ట్ర నలుమూలల నుండి వచ్చిన భక్తులు ప్రత్యేక దర్శనాలు సేవలు ఏర్పాటు చేయడం జరిగిందని బ్రహ్మం గారి మఠం ఎస్సై విద్యాసాగర్ సిబ్బందితో కలిసి చేయడం జరిగిందన్నారు. శనివారం బ్రహ్మంగారి రథోత్సవం విజయవంతంగా బ్రహ్మంగారి

-4లో

ఆరోపణలు రుజువు చేయండి

బిజెపి నాయకులకు సల్మా సవాల్

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లె పంచాయతీ పరిధిలో తనపై చేసిన ఆరోపణలు రుజువు చేయగలరా అంటూ ఆంధ్రప్రదేశ్ మినరల్ డెవలప్‌మెంటు కార్పోరేషన్ డైరెక్టర్ ఇల్లూరు షేక్ సల్మా సవాల్ విసిరారు. వేంపల్లెలో మట్టి యధేచ్ఛగా అక్రమంగా తరలిస్తున్నా రంటూ ఇటీవల పత్రికా ముఖంగా విడుదల చేసిన బిజెపి నాయకుల ప్రకటనను ఆమె ఖండిం చారు. ఈ విషయమై వేంపల్లెలో ఆదివారం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ నెల 18వ తేదీన అక్రమంగా మట్టి తరలిస్తున్నానంటూ బిజెపి నాయకులు గాలి హరి ప్రసాద్, విజయలక్ష్మి, సుప్ప, వీరభద్ర, రామచంద్రారెడ్డి, ప్రసాద్‌రెడ్డి, పవన్, సంతోష్‌లు కలిసి తనపై అభియోగం మోపుతూ ఉప తహ శీల్దార్‌కు వినతిపత్రం అందజేశారన్నారు. నా కుటుంబ సభ్యులతో కలిసి మట్టిని అక్రమంగా తరలిస్తున్నట్లు రుజువు చేయాలని సల్మా డిమాండ్ చేశారు. ఇలా ప్రతిసారి తనపై పత్రికా ప్రకటనలు చేయడం వల్ల ఉన్నతస్థాయిలో ఉన్నందున వ్యక్తిగత ప్రతిష్టకు భంగం కలుగుతోందన్నారు. ఆధారాలు లేకుండా ఇలా ఎలా ప్రకటనలు ఇస్తారని ఆమె బిజెపి నాయకులను ప్రశ్నించారు. అధికారపార్టీలో తాను ఒక సామాన్య కర్తను అన్నారు. తన సేవలకు గుర్తింగా సీఎం జగన్, ఎంపీ అవినాష్‌రెడ్డిలు రాష్ట్రస్థాయి నామినేటెడ్ పదవి ఇచ్చారన్నారు. మినరల్ డైరెక్టరుగా తనకు మట్టి, ఇసుకకు ఎలాంటి సంబంధంలేదన్నారు. ఇలాంటివు ప్రతి సారి నా వ్యక్తిగత పరువు ప్రతిష్టకు భంగం కలిగే ప్రకటనలు చేసే వారిపై పరువు నష్టం దావా వేస్తానని త్వరలో ఈ విషయమై తనపై వచ్చిన ఆరోపణలు రుజువు చేసుకునేందుకు న్యాయస్థానం ఆశ్రయిస్తానని సల్మా వెల్లడించారు.

గ్రంథాలయంలో వేసవి శిక్షణ తరగతులు

విశాలాంధ్ర - రామాపురం : మండల గ్రంథాలయంలో వేసవి శిక్షణ తరగతులు జరుగుతున్నాయని గ్రంథాలయాధికారి సూర్యనారాయణ రెడ్డి చెప్పారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ విద్యార్థులకు వేసవి సెలవులు ఇచ్చిన దృశ్య వారి సమయం వృధా కాకుండా ఉండేందుకు స్థానిక గ్రంథాలయాల్లో వారి యొక్క సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. గ్రంథాలయాల్లో మ్యాగజైన్లు విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు అందుబాటులో ఉంటాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. పుస్తకాలు చదవడం వల్ల విద్యార్థుల జ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చు అని అంతేకాకుండా వారి సమయం పుస్తకాల వైపు మళ్ళించుకో వాలని సూచించారు. గ్రంథాలయంలో ఆట పోటీలకు సంబంధం చిన క్యారమ్ బోర్డు చెస్ అందుబాటులో ఉన్నాయని జూన్ 7వ తేదీ వరకు జరిగే వేసవి శిక్షణ తరగతులకు మంచి స్పందన వచ్చిందని ప్రతిరోజు విద్యార్థులు గ్రంథాలయాలకు వచ్చి తమ విలువైన సమయాన్ని పుస్తకాలకు కేటాయిస్తున్నారని గ్రంథాలయ అధికారి తెలిపారు.

ఊరేగింపులు, ర్యాలీలకు అనుమతి లేదు :డీఎస్పీ

విశాలాంధ్ర - మైదుకూరు : జూన్ నెల 6 వ తేదీ వరకు మైదుకూరు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఎలాంటి ఊరేగింపులు, ర్యాలీలకు అనుమతి లేదని అన్నారు. ఉల్లంగించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మైదుకూరు డీఎస్పీ టి. వెంకటేశులు హెచ్చరిం చారు. జూన్ 6 అనంతరం మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ముగిసిన తర్వాత పరిశీలించి ర్యాలీలకు ఊరేగింపులకు అనుమతిస్తామన్నారు. 144 సెక్షన్ అమలులో ఉందని, నలుగురికి మించి గుమికూడవద్దు అన్నారు. అలాగే 30 పోలీస్ యాక్ట్ కూడా అమలులో ఉందని తెలిపారు. మైదుకూరు, బద్వేల్ పట్టణాల లో అన్ని రకాల దుకాణాలు రాత్రి 9.00 గంటలకు మూసివేయాలని తెలిపారు.

ఎగువభద్ర నిర్మాణం ఏమైందో..?

విశాలాంధ్ర-పులివెందుల: కర్నాటక మధ్య ప్రాంతంలో నిర్మిస్తున్న ఎగువభద్ర ఎత్తిపోతల ప్రాజెక్టు గురించి మన నేతలు పూర్తిగా మరచిపోయి నట్లున్నారు. ఎన్నిక ల వేళ నాయకులు మరచిపోతే ఎలా అన్న ప్రశ్న ఎదురవుతోంది. ఎగువభద్ర ప్రాజెక్టు పూర్తయితే సీమకు సాగునీటి సమస్య వస్తుందని కడప జిల్లా నాయకులు, ప్రజలు భావించారు. కానీ ప్రస్తుతం ఎగువ ప్రాజెక్టు గురించి ఊసెత్తకపోవడం దురదృష్టకరం. కర్నాటక మధ్య ప్రాంతంలో నిర్మాణదశలోఉన్న ఒక ప్రధాన ఎత్తిపోతల పథకం. ఖరీఫ్ సీజన్‌లో స్థిరమైన నీటివనరులను అందించడం ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశం. అంతేకాకుండా కరువు పీడిత జిల్లాలు చికమగళూరు, చిత్రదుర్గ, తుమకూరు, దావణగెరె ప్రాంతాలల్లో సూక్ష్మ నీటిపారుదల పథకం ద్వారా 2,25,515 హెక్టార్లకు నీరందించడం ప్రాజెక్టు ప్రధాన లక్ష్యం. తుంగభద్ర నది దక్షిణ భారతదేశంలో కర్నాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో ప్రవహిస్తుంది. తుంగ-భద్ర రెండు నదులు పశ్చిమ కనుమల తూర్పు వాలులలో ఉద్భవించాయి. ఈ తుంగభద్ర నది తూర్పున ప్రవహించి కృష్ణా నదిలో కలుస్తుంది. ప్రస్తుతం తుంగభద్ర ప్రాజెక్టునకు ఎగువన నిర్మిస్తున్నారు. సుమారు రూ.5300కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ఈ ప్రాజెక్టును 2022లో కేంద్రం జాతీయ ప్రాజెక్టుగా గుర్తించింది. తుంగభద్రకు ఎగువన నిర్మిస్తున్న ఈ ప్రాజెక్టు వల్ల దిగువన ఉన్న రాయలసీమకు భవిష్య త్‌లో నీటి సమస్య వస్తుందని వివిధ రాజకీయ పార్టీల నాయకులు భావిం చారు. బిజెపి ప్రభుత్వ హయాంలో ఎగువభద్ర ప్రాజెక్టు నిర్మాణానికి అంకు రార్పరణ చేశారు. అప్పట్లో ఎగువభద్ర ప్రాజెక్టు ఏర్పాటుపై అభ్యంతరాలు తెలుపడంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు ఓ అడుగు ముందుకు వేశారు. అయినా కేంద్రం స్పందించలేదు. ప్రస్తుతం కర్నాటకలో కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం కొలువుదీరిం ది. గతంలో ఆక్షేపణలు తెలిపినా కాంగ్రెస్‌పార్టీ ఇప్పుడు ప్రస్తావించలేదు. భావితరాలను దృష్టిలో ఉంచుకుని ఎగువభద్ర ప్రాజెక్టు నిర్మాణాన్ని అడ్డుకోవాల్సిన అవసరం ఉందని సామాజిక విశ్లేషకులు భావిస్తున్నారు. మున్ముందు ఎగువభద్ర ప్రాజెక్టు నుంచి ఎలాంటి సమస్య రాకుండా ఉండేందుకు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వివిధ రాజకీయ నాయకులు స్పందించాల్సిన అవసరం ఉంది. ఈ నేపథ్యంలో రాజకీయ నాయ కులందరూ ఒకే తాటిపైకి వచ్చి ఎగువభద్ర ప్రాజెక్టును అడ్డుకోవడం లేదా సీమకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాల్సిన చూసుకోవాల్సిన బాధ్యత ఉంది. ఆ దిశగా మున్ముందు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆశిద్దాం.

షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం ఎప్పుడు ?

చిత్తశుద్ధి లేని పాలకులు- పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : పారిశ్రామిక ప్రాంతమైన ఎర్రగుంట్ల నగర పంచాయతీలో అభివృద్ధి అంతంతమాత్రంగానే ఉంది. పేరు గొప్ప- ఊరు దిబ్బలా తయారైంది. సంబంధిత అధికారులు కూడా మౌలిక వసతుల కల్పన పట్ల పట్టనట్లు వ్యవహరిస్తుండడంతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందాన ఉంది. స్థానిక నాలుగు రోడ్ల కూడలిలోనే కుంట పోరంబోకు స్థలంలో ఎల్ ఆకారంలో షాపింగ్ కాంప్లెక్స్‌ను నిర్మించాలని రెండు దశాబ్దాలుగా చేస్తున్న ప్రయత్నాలు నేటికీ కార్యరూపం దాల్చకపోవడం గమనార్హం. 2012కు పూర్వం గ్రామ పంచాయతీ సారధ్యంలో కాంప్లెక్స్‌ను నిర్మించడం ద్వారా పంచాయతీకి శాశ్వత ఆదాయ వనరు లభిస్తుందని భావించారు. 2012లో గ్రామ పంచాయతీ నగర పంచాయతీగా రూపాంతరం చెందింది. 2019లో అప్పటి మంత్రి ఆదినారాయణరెడ్డి ఈ స్థలంలో కాంప్లెక్స్ నిర్మాణం పనులకు భూమిపూజ చేశారు. అనంతరం జరిగిన ఎన్నికల్లో ప్రభుత్వాలు మారడంతో ఎలాంటి నిర్మాణం జరగలేదు. షాపింగ్ కాంప్లెక్స్ కలగా మారింది. మరోవైపు ఇటీవలి కాలంలో ప్రైవేటు కాంప్లెక్స్ భవనాలు తయారయ్యాయి. వ్యాపారులు భయపడేలా బాడుగలు చెబుతున్నారు. నెలకు కరెంటు ఛార్జీలతో కలిపి రూ.35 వేలు బాడుగ చెల్లించాల్సి రావడం గమనార్హం. నాలుగు రోడ్ల కూడలిలోనే వ్యాపారం ఉండడంతో ప్రైవేటు వ్యక్తులు భారీగా అద్దెలు వసూలు చేస్తున్నారు. వ్యాపారులు కొనుగోలు దారులైన ప్రజలపైనే ఈ భారాన్ని కూడా మోపుతు న్నారు. ఫలితంగా వినియోగదారులే నష్టపోతున్నారు. ప్రైవేటు కాంప్లెక్సుల యాజమాన్యాల అద్దె దోపిడీపై ప్రశ్నించే వారే కరువయ్యారు. మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం జరిగితే ప్రైవేటు వ్యక్తుల దోపిడీకి అడ్డుకట్ట సాధ్యమవుతుంది. వ్యాపారాలు చేపట్టి పలువురు ఉపాధి పొందుతారు. షాపింగ్ కాంప్లెక్స్‌ను నిర్మించి తీరాలన్న స్థానికుల డిమాండ్‌పై ఎవరు స్పందించలేదు. అప్పటి మంత్రి ఆదినారాయణరెడ్డి భూమి పూజ చేసిన సమయంలో ఉన్న నిధులు ఇప్పుడు ఏమైపోయాయో అర్థం కాని పరిస్థితి. షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి ఉద్దేశించిన కుంట పోరంబోకు స్థలం నేడు ఆక్రమణలకు గురవుతోంది. స్థలాన్ని సొంతం చేసుకుంటూ బంకులు ప్రత్యక్షం అవుతున్నాయి. ఇక్కడ కొందరు నామమాత్రపు రుసుం నగర పంచాయతీకి చెల్లిస్తుండగా మరికొందరు అది కూడా ఎగవేస్తున్నారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం పనులకు చర్యలు తీసుకుంటారని ఆశిద్దాం

పుస్తక పఠనంతో ఉజ్వల భవిష్యత్తు

విశాలాంధ్ర- కాశినాయన : పుస్తకంతో విద్యార్థుల భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని తెలుగు పండిట్ మహేష్ కుమార్, రాష్ట్రపతి అవార్డు గ్రహీత దాదాపీర్ తెలిపారు. ఆదివారం మండలంలోని రెడ్డికొట్టల ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులచే గ్రంథాలయ పుస్తకాలనుచదివించారు. వారు మాట్లాడుతూ వేసవి సెలవులలో పాఠశాలలోని గ్రంథాలయ పుస్తకాలను ఇంటికితీసుకొని పోయి ఇంటి వద్ద చదవాలన్నారు. పుస్తక పఠనం వలన విద్యార్థులు విజ్ఞాన వంతులై ఉత్తమ పౌ రులుగా తయారవు తా రన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం, మహాత్మ జ్యోతిబాపూలే, నెహ్రూ వంటి గొప్పవారు పుస్తక పఠనంతోనే మహనుభావులయ్యా రన్నారు.

నిత్యావసరాల పంపిణీ

విశాలాంధ్ర-పులివెందుల: స్థానిక వికలాంగుల కార్యాలయంలో ఆదివారం సుమారు 25 మంది దివ్యాంగ కుటుంబాలకు నిత్యావసరాలను పంపిణీ చేశారు. సింహాద్రిపురం మండలం అంకాలమ్మగూడూరు ఆవుల వేణు గోపాల్ రెడ్డి తృతీయ వర్ధంతిని పురస్కరించుకుని ఈ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్ర అధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి , కార్యదర్శి వెంకట సుబ్బయ్య, కామసముద్రం చంద్రఓబులరెడ్డిజ్ సునీల్, ఆర్కే ఫోటో స్టూడియో యజమాని రాము, వేణు కుటుంబ సభ్యులు ఆవులరాధిక, రాజ్యలక్ష్మి, శ్వేత, హాసిని తదితరులు పాల్గొన్నారు.

అలరించిన నాట్య ప్రదర్శనలు

విశాలాంధ్ర-పులివెందుల: పట్టణ పరిధిలోని శిల్పారామంలో ఆదివారం వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా సాయంత్రం 5.50గంటల గంటల నుండి రాత్రి 8.00గంటల వరకు స్థానిక విజయవాడ ఎక్సలెంట్ ఇన్స్టిట్యూట్ వారి నాగార్జున స్కూల్, పులివెందుల డ్యాన్స్ మాస్టర్ చిట్టి ఆధ్వర్యంలో వారి చిన్నారుల నాట్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. గణనాయకాయ గణదైవతాయ గనదక్షాయ ధీమహీ అంటూ సాగే ఈ పాటతో మొదలై వేయి నామాలవాడ, పూలమ్మే పిల్లా పూలమ్మే పిల్లా, ఆ కుర్చీని మడత .. తదితర పాటలకు నృత్య ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నా యి. ప్రేక్షకుల నుంచి విపరీతమైన స్పందన లభించింది. కార్యక్రమంలో నృత్య శిక్షకుడు చిట్టి, సుధాకర్, పాల్గొన్నారు.

పూర్వపు విద్యార్థుల కలయిక మరపురానిది

విశాలాంధ్ర-పులివెందుల: పూర్వపు విద్యార్థు ల కలయిక మరపురానిదని గురువులు పేర్కొన్నారు. ఒకే తరగతిలో చదివి, అనం తరం ఆ క్లాస్ విద్యార్థులు ఉన్నత చదువు చదివి వివిధ హోదాలలో పనిచేస్తున్నారు, కొంతమంది వివిధ దేశాలలో ఉన్నత కొలువులు అధిష్ఠించారు. తామంతా ఒకే పాఠశాలలో చదివి ఎక్కడెక్కడో ఉద్యోగాలు చేస్తూ దేశ విదేశాలలో కొంతమంది, వివిధ రాష్ట్రాల్లో మరికొంతమంది ఉద్యోగాలు చేస్తున్నారు. ఎక్కడ పని చేసిన మనమంతా ఒక్కటేనని పూర్వ విద్యార్థులు ఆదివారం పులివెందులలోని సరస్వతి విద్యా మందిరం పాఠశాలకు చెందిన 1999, 2000 విద్యా సంవత్సరం సంబంధించి పూర్వపు విద్యార్థులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా దాదాపు 24 సంవత్సర తర్వాత అంతా కలుసుకోవడం, కుటుంబ యోగక్షేమాలను అడిగి తెలుసుకోవడం, గతంలో పాఠశాలలో జరిగిన అప్పటి జ్ఞాపకాలను నెమరు వేసుకు న్నారు. అంతేకాక ఎవరెవరు ఎక్కడున్నారు, కుటుంబ సభ్యుల ను పరిచయం చేసుకుని ఆనందంలో మునిగిపోయారు. అనంతరం పూర్వ విద్యార్థులంతా వేదిక పైకి వచ్చి తమ గురువులను ఘనంగా సన్మానించారు. అనంతరం వారు పాఠశాల అభివృద్ధి కోసం తమ శక్తి మేర ఆర్థిక సహాయం అందించడం గమనార్హం.

ప్రతిభా విద్యార్థులకు నగదు పరస్కారాలు

విశాలాంధ్ర-పులివెందుల: సింహాద్రిపురం మండలం నంద్యాలం పల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ ఏడాది నిర్వహించిన పరీక్షలలో ప్రథమ,ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచిన విద్యార్థుల కు నగదు బహుమతి, మెమెంటోలను అందజేశారు. వీరికి వరుసగా రూ.4వేలు, రూ.3వేలు, రూ.2వేలు నగదు పురస్కారాలను వైఎస్సార్ ట్రస్టు అధినేత శ్రీధర్ రెడ్డి అలాగే ఆయన కుటుంబ సభ్యులు,సింహాద్రిపురం మండల విద్యాశాఖధికారి 2/శ్రీమతి శారదదేవి ,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యా యులు ప్రభుదాస్, రవిచంద్రారెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, అంకన్నగారు, విజయభాస్కర్ ఉమామహేశ్వరి వెంకట రమణమ్మ, గురుదేవి అలాగే ఉపాధ్యాయులు విజయభాస్కర్ రెడ్డి, పద్మనాభరెడ్డి, నాగేంద్ర, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంతాలలోఉన్న విద్యార్థుల లోని సా మర్థ్యాలని, నైపుణ్యాల ను వెలికి తీసి వారి విద్యాభివృద్ధి కోసం ఎల్లవేలా అందుబాటులో ఉండటమే తమ ఉద్దేశ్యం అని అలాగే ప్రతి సంవత్సరం ఈవిధంగా మండలం లోని అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు తరుపున నగదు బహుమతులను, మెమెంటోలను అందజేస్తా మని అధినేత శ్రీధర్ రెడ్డి వెల్లడించారు.

21 నుండి లక్ష్మీనృసింహ స్వామి జయంతోత్సవం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మండలం రెడ్డివారిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని కోడూరు-రెడ్డివారిపల్లి ప్రధాన రహదారి ప్రక్కన త్రిమూర్తినగర్ సమీపంలో ఆహ్లాదకరమైన ప్రదేశంలో వెలసిన శ్రీలక్ష్మీనృసింహస్వామి ఆలయంలో 21 మే 2024 మంగళవారం ఉదయం నుండి 23 తేదీ వరకు 11వ జయంతోత్సవాలు జరుగుతాయని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పంద్రా నరసింహులు పాత్రికేయుల కు తెలిపారు.మంగళవారం ఉదయం 5 గంటలకు సుప్రభాత సేవ, తోమాలసేవ, అర్చన తదితర కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో చేపడతామన్నారు. జయంతో త్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తామన్నారు.దాతలు ముందు కు వచ్చి అన్నదాన హలు నిర్మాణం కొరకు ఆర్థిక సహాయ సహకారాలు అందించి సహకరించాలని కోరారు.

ఎన్నటికీ తరగనిది మొగమూరు నది

విశాలాంధ్ర-తొండూరు: తొండూరు మండలం ఇనగ లూరు గ్రామ సమీపంలో నిర్మించిన మొగ మూరు వాగులో ఎన్నటికీ నీరు తరగలేదు. బహుశా ఐదారేళ్ళ్లగా ఇక్కడ నీరు పుష్కలంగా ఉంది. వేసవి కాలంలో కూడా నీరు సంపూర్తిగా ఉంది. ఇదంతా దివంగతనేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చలువేనని ఈ ప్రాంత ప్రజలు చెబుతున్నారు. వివరాల్లోకి వెళితే.. గతంలో ఇనగలూరు సమీపంలో రాకపోకల కోసంచిన్నపాటి వంతెన ఉంది. మెండుగా వర్షాలు వస్తే లేదా వాగుకు ఎగువ భాగాన వరదలు వస్తే వాగు ప్రవాహం వేగంగా ఉంటుంది. ఒక్కోసారి రాకపోకలకు కూడా అంతరాయం ఏర్పడుంది. ఇదిలావుండగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ఇక్కడ హైలెవల్ వంతెన ఏర్పాటు చేశారు. వర్షపునీరు పూర్తిగా వెళ్లకుండా కొన్నాళ్ల పాటు నీరు నిల్వ ఉండేలా వంతెన ఏర్పాటు చేశారు. గండికోట ప్రాజెక్టు నుంచి ఎత్తిపోతల పథకం ద్వారా మొగమూరు వంతెనకు నీరందించడం అప్పటి వైఎస్ లక్ష్యం. ఈ క్రమంలో గండికోట ప్రాజెక్టు సుమారు 80నుంచి 90 శాతం పనులు పూర్త య్యాక వైఎస్ అకాల మరణం చెందిన విషయం తెలిసిందే. ఆ తర్వాత టీడీపీ ప్రభుత్వ హయాం లో గండికోట మిగిలు నిర్మాణాలను పూర్తి చేశారు. అనంతరం 2017లో గండికోట నుంచి మొగమూరు వంతెనకు కృష్ణాజలాలను విడుదల చేశారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు మొగమూరు వాగులో నీరు పష్కలంగా ఉంది. ఈ మధ్యకాలంలో వేసవిలో కూడా వాగు ఎండిన దాఖలాలు మచ్చుకైనా కనిపించవు. మొగమూరు వాగులో నీరు పుష్కలంగా ఉండటం వల్ల ఈ ప్రాంత రైతులు పదికాలాల పాటు వివిధ రకాల పంటలు పండించుకునే అవకాశాన్ని పాలక ప్రభుత్వాలు కల్పించాయనే వాదన ఈ ప్రాంత ప్రజల్లో వినవస్తోంది. మొత్తంమీద మొగమూరు వాగు ఏ ఒక్క సంవత్సరం కూడా ఎండిపోకుండా పాలకులు నీరందిస్తూనే ఉండటం గర్వించతగ్గ విషయంగా చెప్పవచ్చు.

కారు, స్కూటర్‌ను ఢీకొని మహిళ మృతి

విశాలాంధ్ర-రామాపురం : కర్నూలు చిత్తూరు 40వ జాతీయ రహదారిలోని రామాపురం మండలం చిట్లూరు పంచాయతీ. ఆదర్శ పాఠశాల సమీపంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కారు- స్కూటర్ ను ఢీకొని షేక్ మహబూబ్ జాన్(47) అనే మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. ఆమె కుమారుడు షేక్ మహమ్మద్ అలీ కి తీవ్ర గాయాలు అయినట్లు ఎస్సై వి ఎల్ ప్రసాద్ రెడ్డి తెలిపారు. పోలీసుల కథల మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. రామాపురం మండలం గువ్వల చెరువుకు చెందిన షేక్ మహబూబ్ జాన్ ఆమె కుమారుడు షేక్ మహ మ్మద్ అలీ ఆమె కుమార్తె వివాహం కోసం పత్రికలు పంచడానికి గువ్వల చెరువు నుంచి రాయచోటి వైపు వెళ్తుండగా ఆదర్శ పాఠశాల సమీపానికి వెళ్ళగానే రామాపురం మండల కేంద్రానికి చెందిన సెల్ పాయింట్ భాస్కర్ కారు స్కూటర్ ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో మహిళ అక్కడికక్కడే మృతి చెందగా ఆమె కుమారుడు షేక్ మహమ్మద్ అలీ కి తీవ్ర గాయాలు అయ్యాయి. కారు స్కూటర్ ఢీకొని కారు అక్కడ నుంచి వెళ్ళిపోయిందని వెంటనే రామాపురం పోలీసులు వెంబడించి కారును స్వాధీన పరుచుకొని డ్రైవర్ను అదుపులో తీసుకున్నట్లు ఎస్సై తెలిపారు. మృతదేహాన్ని శివపరీక్షకై రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చారు. మృతురాలికి భర్త, ఇద్దరు కుమారులు. ఇద్దరు కుమారులు ఉన్నారు. శవ పరీక్ష అనంతరం శవాన్ని తమ బంధువులకు అప్పగించి ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వి. ఎల్ ప్రసాద్ రెడ్డి తెలిపారు.

బాటిళ్లలో పెట్రోల్, డీజిల్ పోయవద్దు : ఎస్సై

విశాలాంధ్ర-సిద్దవటం : పెట్రోల్ బంకు నిర్వాహకులు బాటిళ్ల లో పెట్రోల్, డీజిల్ పోయవద్దని పెట్రోల్ బంక్ నిర్వాహకులను ఈసీ ఆదేశించినట్లు సిద్దవటం ఎస్సై పెద్ద ఓబన్న తెలిపారు. మండల కేంద్రమైన సిద్దవటం స్థానిక పోలీస్ స్టేషన్ లో శనివారం ఎస్సై మాట్లాడుతూ సిద్ద వటం మండలంలో ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు వాహనాల్లో మాత్రమే ఇంధనం నింపాలని స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తే ఆయిల్ బంకుల లైసెన్సులు రద్దు చేస్తామని ఈసీ హెచ్చరిం చిందన్నారు. ఈ మేరకు అన్ని బంకుల యజ మానులకు నోటీసులు పంపిందన్నారు. పోలిం గ్ తర్వాత ఏపీ లో పలుచోట్ల హింసాత్మక ఘర్షణల నేపథ్యంలో ఈసీ ఈ ఆంక్షలు విధించిందని ఈసీ ఆంక్షలను సిద్దవటం మండలంలోని పెట్రోల్ బంకు నిర్వాహకులు తప్పకుండా పాటించాలని ఎస్సై తెలిపారు.

స్వాతంత్ర్య సమరయోధులను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పౌర గ్రంథాలయ శాఖ ఆదేశాల మేరకు ప్రొద్దుటూరు బాలబాలికల గ్రంథాలయం ఆధ్వర్యంలో వసంతపేట మున్సిపల్ హైస్కూల్ నందు ఆదివారం నిర్వహించిన సమ్మర్ క్యాంప్‌లో 18మంది విద్యార్థులు హాజర య్యారు. ఉపాధ్యాయురాలు ఎస్.నిర్మల జ్యోతి విద్యార్థులకు స్వాతంత్ర్య సమరయోధుల గురించి తెలియజేశారు. గాంధీ, నెహ్రూ, సర్వేపల్లి రాధాకృష్ణన్ గురించి వివరిస్తూ సర్వేపల్లి ఆదర్శ గుణాలు పెరిగి విద్యార్థి లోకానికి ఉపాధ్యాయలోకానికి ఆదర్శప్రాయుడుగా నిలిచారన్నారు. అలాగే విద్యార్థులకు ఆయనను స్ఫూర్తిగా తీసుకొని మంచి ప్రవర్తన, నడవడిక ఉండేలాగా మలుచుకోవాలని తెలియ జేశారు. తరువాత విద్యార్థులు ఖో ఖో, జిరాఫీ చెస్, క్యారం ఆటలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు బి.శ్రీనివాసుల రెడ్డి, గ్రంథాలయ రికార్డు అసిస్టెంట్ ఇబ్రహీంసాహెబ్, రెహ్మాన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

జరిగిన ఎన్నికల్లో చక్రం తిప్పిన రెడ్డయ్య

విశాలాంధ్ర-అట్లూరు : ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో అట్లూరు మండల ఎంపీపీ ఇంచార్జ్ పోతిరెడ్డి రెడ్డయ్య చక్రం తిప్పారు. ఆయన బద్వేల్ నియోజకవర్గం తెలుగు దేశం బిజెపి జనసేన ఉమ్మడి అభ్యర్థి కి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అట్లూరు మండలం సోమశిల ముంపు గ్రామమైన ఉప్పుటూరు గ్రామానికి చెందిన పోతిరెడ్డి రెడ్డయ్య రాజకీయాల్లో ఆరితేరిన వారుగా బద్వేల్ నియోజకవర్గ ప్రాంత ప్రజలు చెబుతుంటారు. బద్వేల్ నియోజకవర్గం వ్యాప్తంగా ఆయనకు బంధువులు స్నేహితులు మెండుగా నియోజకవర్గ వ్యాప్తంగా అత్యంత పలుకుబడి కలిగిన రెడ్డయ్య గతంలో 2021 సంవత్సరంలో జరిగిన ఎంపీటీసీ ఎన్నికల్లో అట్లూరు ఎంపీటీసీని ఏకగ్రీవం చేసుకోవడం తో అలాగే మండల అధ్యక్ష పదవి కూడా తన అనుచర వర్గానికి దక్కించుకున్నారు. అదే బలం అనుచర వర్గంతో ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ వారి తనయుడు యువ నాయకుడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రితీష్ కుమార్ రెడ్డి, ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ మంచూరి సూర్యనారాయణ రెడ్డి, అరవ శ్రీనివాసులు రెడ్డి ఆదేశాల మేరకుఉమ్మడి టిడిపి బిజెపి జనసేన నియోజకవర్గ అభ్యర్థి బొజ్జ రోశన్న విజయం కోసం అలుపెరుగని ప్రచారం చేశారు. మండలంలోని 12 గ్రామ పంచాయతీల లో సుడిగాలిపర్యటన చేశారు.

కొవ్వొత్తులతో ర్యాలీ

విశాలాంధ్ర-పులివెందుల: అంతర్జాతీయ కొవ్వొత్తుల సంస్మరణ దినం సందర్భంగా ఆదివారం డాక్టర్ వైయస్ఆర్ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఆవరణలో ఎయిడ్స్ నియంత్రణ విభాగం వారి ఆధ్వర్యంలో హెచ్ ఐ వి/ఎయిడ్స్ కారణంగా మరణించిన వారి ఆత్మ శాంతి కలిగించేందుకు ఆసుపత్రి సిబ్బంది శాంతి ర్యాలీ నిర్వహించారు. ఆసుపత్రి నుండి ప్రారంభమైన ఈ శాంతి ర్యాలీ డాక్టర్ విజయ్,సబ్ యూనిట్ అధికారులు సతీష్ కుమార్,సుబ్రహ్మణ్యం ఐసీటీసీ కౌన్సిలర్ వెంకటసుబ్బయ్య,స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు లు కొవ్వొత్తులు వెలిగించి శాంతి ర్యాలీని ప్రారంభించారు.ఈ సందర్భంగా వైద్యులు డాక్టర్ విజయ్ మాట్లాడుతూ హెచ్ ఐ వి/ఎయిడ్స్ రోగుల పట్ల వివక్ష వీడి ప్రేమ తో మెలగాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో హెల్త్ అసిస్టెంట్ సుబ్రహ్మణ్యం రక్షనిధి, ఐసీటీసీ ల్యాబ్ టెక్నీషియన్ లు మహమ్మద్ రఫీ,నాగేష్,ఆసుపత్రి స్టాఫ్ నర్స్ లు,సిబ్బంది చంద్రకళ,సేవాసమితి సభ్యులు రాజా, నేత్ర సేకరణ కేంద్రం టెక్నీషియన్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

పరిశోధనలతోనే దేశ భవిష్యత్తు

విశాలాంధ్ర -మదనపల్లి: మదనపల్లి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ కళాశాల నందు పరిశోధన అవార్డు ల కార్యక్రమాన్ని నిర్వహించినారు. కలశాలలోని అధ్యాపకులు మరియు విద్యార్థులు పరిశోధ నలలోరాణిస్తున్నారని, ప్రతిభ కనపరిచిన వారికి నగదు బహుమతులు అందజేసినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి. యువరాజ్ తెలిపారు. ప్రపంచ స్థాయిలో ప్రఖ్యాతి పొందిన వెబ్ ఆఫ్ సైన్స్, స్కోపస్, ఎస్.సి.ఐ, ఐఈఈఈ మొదలైన వాటిలో తమ పరిశోధన పత్రాలను ప్రచురించడం జరిగిందని, విద్యార్థుల ను మరియు అధ్యాపకులను మరింత ప్రోత్సాహం కొరకై ప్రతి సంవత్సరము ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాము అని ఆయన అన్నారు. 5లక్షల 30వేల రూపాయలను ప్రోత్సాహకాలుగా తమ కళాశాల లోని అధ్యాపకులు మరియు విద్యార్థులకు అంద జేసినట్లు ఆయన అన్నారు. ఈ ప్రోత్సాహకాలు అందిం చిన కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ యెన్. విజయ భాస్కర్ చౌదరి కి మరియు ఎగ్జిక్యూ టివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల కు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి. యువరాజ్ కృతతలు తెలియ జేసారు. ఈ కార్యక్రమం లో కళాశాల అకాడమిక్ అడ్వైసర్ డాక్టర్ కృష్ణ రావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్, అడ్వైసర్ ఆర్.డి డాక్టర్. తులసీరామ్ నాయుడు, అసోసియేట్ డీన్ డాక్టర్. శివయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలు ప్రశాంతంగా జరపడం హర్షనీయం

వైస్ చైర్మెన్ బంగారు రెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: 13వ తేదిన గత సోమవారం జరిగిన ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా పోలీస్ శాఖ ఎన్నికలు ప్రశాతంగా జరిపేందుకు చర్యలు తీసుకోవడం ఎంతో హర్షనీయం అని మున్సిపల్ వైస్ చైర్మెన్ బంగారు రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక వైసీపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బంగారు రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలు ఎంత ప్రశాంతంగా నిర్వహించారో జూన్ 4న జరిగే కౌంటింగ్ కూడ ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలీస్ శాఖ చర్యలు తీసుకోవాలని కోరారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్యకర్తలను కౌన్సిలింగ్ కోసం స్టేషన్‌కు తీసుకువెళ్లగా ఒక షోరూం ఓపెనింగ్ చేయడాని కి వెళ్తున్న ఎమ్మెల్యే స్టేషన్ వద్దకు వెళ్లి కౌన్సిలింగ్‌కు కార్యకర్తలకు కాకుండా ఎమ్మెల్యే అభ్యర్థులను, ద్వితీయ శ్రేణి నాయకులను పిలిచి కౌన్సిలింగ్ ఇస్తే బాగుంటుందని చెప్పి వెల్లారని, దానిని కొన్ని పత్రికలు వక్రీకరించి తాడిపత్రిలో ఎలా జరిగిందో అలా చేస్తామని రాయడం మంచి పద్ధతి కాదన్నారు. వైఎస్సార్ సీపీ పార్టీ కానీ, నాయకులు గాని అధికారులకు చట్టానికి లోబడి పనిచేస్తాం అన్నారు. ఎన్నికలలో గెలిచేది మా పార్టీనే కాబట్టి అవతలి పార్టీ వారు కవ్వింపుచర్యలకు పాల్పడిన మేము సైలెంట్‌గానే ఉండి పోలీస్ శాఖకు సహకరిస్తాం అని అన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ పిట్టా బాలాజి, నూరి తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మంగారి సన్నిధిలో గంగుల బీజేంద్ర నాథ్ రెడ్డి

విశాలాంధ్ర -బ్రహ్మంగారిమఠం: ప్రముఖ పుణ్యక్షేత్రమైన వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆలయాన్ని దర్శించుకున్న ఆళ్లగడ్డ వైసీపీ ఎంఎల్ఏ అభ్యర్థి గంగుల బీజేంద్ర నాథ్ రెడ్డి ఆదివారం బ్రహ్మంగారిని దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ సిబ్బంది ప్రత్యేక ఆహ్వానం పలికి బ్రహ్మంగారి తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం బ్రహ్మంగారి మనవరాలైన జగన్నాథ ఈశ్వరి దేవి ఆల యాన్ని దర్శించుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో ఆలయ సిబ్బంది ప్రత్యేక స్వాగతం పలికి అనంతరం పోలేరమ్మ ఆలయం వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి నివాస గృహం సందర్శించి బ్రహ్మ సాగర్ ప్రాజెక్టు పరిశీలిం చారు. మీరు వెంట బ్రహ్మంగారిమఠం మండల అధ్యక్షు లు, చిలేకాం పల్లె వీరనారాయణరెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాలు రామిరెడ్డి, మాజీ ఎంపి టిసి సభ్యులు పసుపులేటి రామయ్య, జోగయ్య వైఎస్ఆర్ సిపి సోమయ్య, పసుపులేటి, వెంకటసుబ్బయ్య, వెంకటేశ్వ ర్లు, సద్దాం, మధుసూదన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

విశాలాంధ్ర- మదనపల్లి :ములకలచెరువు రైల్వే గేటు వద్ద శనివారం రాత్రి టూ వీలర్ ను ఆటో ఢీకుంది. ఈ ప్రమాదంలో పీటీఎం మండలం, కాట్నగల్ సచివాల యంలో పనిచేస్తున్న ఇంజనీరింగ్ అసిస్టెంట్ ప్రకాష్(40) తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు గుర్తించి బాధితున్ని చికిత్సకోసం వెంటనే అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదంలో ప్రకాష్ తలలో గాయమై, చెవిలో తీవ్ర రక్తస్రావం అవుతుండ డంతో పరిస్థితి విషమంగా మారింది. పోలీసులు కేసు దర్యాప్తుచేస్తున్నారు

టిప్పర్ ఢీకొని ముగ్గురికి గాయాలు

విశాలాంధ్ర -మదనపల్లి : మదనపల్లె 150 మైలు వద్ద రోడ్డు ప్రమాదం జరిగి ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. మదనపల్లె తాలూకా పోలీసుల కథనం మేరకు.. మండలంలోని పుంగనూరు రోడ్డు, 150 మైలు వద్ద టిప్పర్ బైకును ఢీకొని ముగ్గురు గుర్తు తెలియని యువకులు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడ్డ వారిని స్థానికులు ఆటోలు వెంటనే మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించారు. అత్యవసర విభాగం డాక్టర్లు వారికి మెరుగైన వైద్యం అందించారు. ముగ్గురి పరిస్థితి విషమంగా ఉంది. గాయపడ్డ వారిలో బురకాయల కోటకు చెందిన సాహెబ్ పీర్, కలికిరికి చెందిన బుజ్జి, మరో యువకుని పేరు తెలియ రాలేదు. వీరు పెళ్లి కార్డులు తీసుకొని పత్రికలు పంచడానికి వెళ్లి తిరిగి వస్తుండగా టిప్పర్ ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డారు.

.. ఉత్సవాలు విజయవంతం

(మొదటి పేజీ తరువాయి) ఆలయ పురవీధుల్లో శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారు గోవిందమాంబ రథంపై ఊరేగింపు అంగరంగ వైభవంగా భక్తుల మధ్య వేద పండితులు వేదమంత్రాలు వైభవంగా నిర్వహించారు. ఉత్సవాలకు పాల్గొన్న వివిధ ప్రాంతాలను పోలీస్ శాఖ అధికారులు ప్రజలకు భక్తులకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

పేద వృద్ధులకు వస్త్ర దానం : మండల కేంద్ర పరిధిలోనే నిరుపేద వృద్ధులకు వస్త్ర దానం కార్యక్రమాన్ని శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి మాత అమ్మవారి శాలలో నిరుపేదలకు వృద్ధులకు, వస్త్ర దానం మరియు యోగి వేమారెడ్డి అన్నదాన సత్రంలో కూడా వృద్ధులకు అన్నదానం వస్త్రదానం కార్యక్రమాన్ని సుమారు 700 మంది పైగా పంపిణీ చేపట్టారు మాట్లాడుతూ దివ్యాంగులకు అనాధ వృద్ధులకు వస్త్ర దానం తో పాటు అన్నదానం చేయడం కూడా చేయడం బ్రహ్మంగారి ఆశీస్సులతో అందించడంలో గొప్ప భావిస్తున్నామని అన్నదానం కన్నా మిన్న వస్త్రదానం మరింత గొప్పదని గొప్ప మనసు కలిగి ఉండాలని పుణ్యక్షేత్రంలో పంపిణీ చేయడం గర్వకారణంగా ఉందని వారు పేర్కొన్నారు ఈ ఒక్క కార్యక్రమంలో అన్నదాన కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

స్వల్ప వర్షంతో ఊపిరి పీల్చుకున్న ప్రజలు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మండలంలో ఆదివారం కురిసిన స్వల్ప వర్షానికి వృద్ధులు, చిన్న పిల్లలు, అనారోగులు ఊపిరి పీల్చుకున్నారు. ఇన్ని రోజులు ఉష్ణోగ్రతలు పెరిగి ఎండ వేడిమి తట్టుకోలేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న సమయంలో స్వల్ప వర్షం కురిసి భూమి చల్లబడడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. పేదలు ఎండ వేడిమి తట్టుకోలేక కొంత మంది వడదెబ్బ కు మృతి చెందారు. పెద్దవాన,గాలి వీచకపోవడంతో పండ్లతోటల రైతులు ఊపిరి పీల్చుకున్నారు. ప్రధాన రోడ్లన్ని బురద మయంగా మారిపోయాయి. సమృద్ధిగా వర్షాలు కురిస్తే రైతులు పంటల సాగు వైపు మొగ్గు చూపే అవకాశం ఉంది. పంటల సాగు చేసేందుకు రైతులు సిద్ధమౌతున్నారు.

వృషభ రాజములచే బండలాగుడు పోటీలు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని తోట్లపల్లె గ్రామంలో వెలిసి ఉన్న శ్రీ అచలానంద ఆశ్ర మంలో ఆరాధన గురుపూజ మహోత్సవాలు అంగరం గ వైభవంగా 14వ తేది నుండి 19వరకు మఠాధిపతులు శ్రీ విరజానంద స్వాముల వారి ఆధ్వర్యంలో ప్రతిరోజు వీరబ్రహ్మేంద్ర స్వామి వారి గోవిందమాంబకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు కార్యక్రమాలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, కులమతాలకు అన్నదాన కార్యక్రమాన్ని స్వాముల వారి ఆశీస్సులతో నిర్వహించారు. రాత్రికి వృషభ రాజములచే బండలాగుడు పోటీలు స్వామి విరజానంద చేతులమీదుగా టెంకాయ కొట్టి ప్రారంభించారు. ఈ పోటీలలో విజయం సాధించిన వారికి మొదటి బహుమతి బ్రహ్మంగారి మఠం జడ్పీటీసీ సభ్యులు ముత్యాల రామగోవిం దారెడ్డి చేతులమీదుగా వారి ధర్మపత్ని కీర్తిశేషులు ముత్యాల రమణమ్మ జ్ఞాపకార్థం రూ.80,116, ద్వితీయ బహుమతి రూ. 40,116 ఎంపీపీ వీర నారాయణ రెడ్డి తమ్ము ళ్లు నాగేశ్వర్ రెడ్డి, కొం డారెడ్డి, తల్లిదం డ్రులు చిలెకంపల్లె కీర్తిశేషులు శేశారెడ్డి, మూడో బహు మతి రూ.40,116 ముడమాల పోలిరెడ్డి, బి.మఠం టీడీపీ సీనియర్ నాయ కులు, నాలుగో బహుమతి రూ.20116 తోట్లపల్లి సర్పంచ్ రాయపురెడ్డి లక్ష్మిదేవి వారి కుమారులు, ఐదో బహుమతి రూ.10,116 పోలు అంకిరెడ్డి ఎంపీటీసీ సభ్యులు వారి కుమారులు చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు ఎస్సార్ శ్రీనివాసులు రెడ్డి, చిన్న వెంకట్రామిరెడ్డి, ఎల్లటూరి సాంబశివారెడ్డి, కిట్టు ఈశ్వర్ రెడ్డి, నరసింహారెడ్డి, వైకాపా యువ నాయకులు నం సింహారెడ్డి, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శివతేజను పరామర్శించిన సుగవాసి ప్రసాద్ బాబు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అన్నమయ్య జిల్లా రాయచోటి సందీప్ నగర్ లో ఉన్న చెన్నూరు శివతేజను కొంతమంది గుర్తుతెలి యని వ్యక్తులు దాడిచేసిన ఘటనలో గాయపడ్డారు. విషయం తెలిసి టిడిపి రాష్ట్ర నిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు వెళ్లి పరామర్శించారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని తెలియజేశారు.

సుందరయ్య స్ఫూర్తితో సేవలను కొనసాగిస్తాం

విశాలాంధ్ర-రాయచోటి: సుందరయ్య సేవా స్ఫూర్తితో ఆయన సేవలను కొనసాగి స్తామని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు రామంజులు తెలిపారు. ఆదివారం సుం దరయ్య వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా రామాంజు లు మాట్లాడుతూ సుందరయ్యను ఆదర్శం గా తీసుకుని ఆయన అడుగుజాడల్లో నడవా లని తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు పండ్లు బ్రెడ్ లో పంపిణీ చేశారు. కార్యక్రమంలో పలువురు సీపీఎం నాయకులు పాల్గొన్నారు.

మూతపడితే ఆక్రమనే

ఇదీ ప్రభుత్వ పాఠశాలలదీనస్థితి

విశాలాంధ్ర -రామసముద్రం : విద్యార్థు లు లేక ప్రభుత్వ పాఠశాలలు మూతపడితే ఆక్రమనే ఇదీ రామసముద్రం మండలం లోని ప్రభుత్వ పాఠశాలల దీనస్థితి మండలంలో ఇప్పటికే పలు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు విద్యార్థుల సంఖ్య తగ్గి మూతపడ్డాయి. మూతపడిన పాఠశా లలను విద్యాశాఖ తన ఆధీనంలో ఉంచు కోకుండా వదిలేసింది దీంతో కొంతమంది పాఠశాలలను తమకు అనుగుణంగా మా ర్చుకొని వినియోగించుకుంటున్నారు లక్షల రూపాయలు వెచ్చించి నేడు అవి ఎటు కాకుండా పోయాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు మండలంలోని మాలే నత్తం పంచాయతీ కుప్పనపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల అదే కోవలోకి చేరింది ఇప్పటికైనా సంబంధిత విద్యాశాఖ ఉన్నతా ధికారులు స్పందించి ప్రభుత్వ పాఠశాల లను కాపాడాల్సిన అవసరం ఉందని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

అల్లపుగుంటలో అంకమ్మ ఉత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు మండలం అల్లప్పుగుంట గ్రామంలో అంకమ్మ ఉత్సవాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా తొలి రోజు మహిళలు పెద్ద ఎత్తున పొంగళ్ల సామాగ్రితో అంకమ్మ దేవాలయం వద్దకు చేరుకున్నారు. తదనంతరం దేవాలయ ప్రాంగణం వద్ద పొంగళ్ళు వండి అంకమ్మ అమ్మవారికి నైవేద్యం సమర్పించి పూజలు నిర్వహించారు. అంతకుమునుపు గ్రామసర్పంచ్ మునుస్వామి ఆధ్వర్యంలో గ్రామం నుంచి మంగళ వాయిద్యాల మధ్య మహిళలు ప్రదర్శనగా అంకమ్మ ఆలయం వద్దకు వచ్చారు. ప్రతి ఏడాది అల్లపుగుంట గ్రామంలో సాంప్రదాయ బద్ధంగా, భక్తిశ్రద్ధలతో అంకమ్మ ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ నేపథ్యంలో ఆది సోమ, మంగళవారం మూడు రోజులు పాటు అంకమ్మ ఉత్సవాలు జరగనున్నాయి.

వైభవంగా ద్రౌపతి దేవి కళ్యాణోత్సవం

విశాలాంధ్ర-కార్వేటినగరం : కార్వేటినగరం మండలం కత్తెర పల్లె గ్రామంలో వెలసి ఉన్న శ్రీ ద్రౌపతి సమేత ధర్మరాజుల స్వామి ఆలయంలో మహాభారత ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రి ఆలయం వద్ద ద్రౌపతి అమ్మవారికి వైభవంగా వేద పండితుల మంత్రోచ్చరణ నడుమ అంగరంగ వైభవంగా కళ్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. కళ్యాణోత్సవంలో పాల్గొన్న దంపతులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం వద్ద ఆర్మూగా ఆచారి, ధనమ్మ వారిచే అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా కళ్యాణోత్సవం కార్యక్రమం రిటైర్డ్ టీచర్ నరసింహులు యాదవ్, ఆధ్వర్యంలో స్వామివారికి కళ్యాణోత్సవం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయం ప్రాంగణమంతా విద్యుత్ కాంతులతో నిండిపోయింది. ఈ కార్యక్రమానికి చుట్టుపక్క పరిసర గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఆలయ ధర్మకర్తలు ధనగిరి రెడ్డి, బాబు రెడ్డి, గ్రామస్తుల ఆధ్వర్యంలో నిర్వహించారు.

టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి గురవారెడ్డికి బీసీ నేతల సత్కారం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ఇటీవల రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధిగా నియమితులైన రెడ్డివారి గురవారెడ్డి ని సీతారాంపేట గ్రామానికి చెందిన బీసీ నాయకులు కలిసి ఘనంగా సత్కరించారు. ఆదివారం ఏర్పేడు మండలం, సీతారాంపేట గ్రామానికి చెందిన బీసీ నాయకులు మునీంద్ర యాదవ్, గ్రామ పార్టీ ఉపాధ్యక్షుడు గురు శంకర్ గురవయ్య కృష్ణ ప్రకాష్ వినోద్, వెంకట ముని తదితరులు రెడ్డివారి గురవారెడ్డి ఇటీవల రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధిగా నియమితులైన సందర్భంగా వారి స్వగృహంలో కలిసి స్వీట్లు తినిపించి శాలువాతో సత్కరించి, అభినందనలు తెలియజేశారు. ఇలాగే రెడ్డివారి గురవారెడ్డి మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని వారు ఆకాంక్షించారు.

సత్సంగ నిలయంలో షోడశి వార్షికోత్సవ వేడుకలు

శ్రీ విజయ దుర్గఅమ్మవారికి 200 కేజీలతో చందనాభిషేకం

డాక్టర్ కోట సునీల్ కుమార్ స్వామి

విశాలాంధ్ర - గూడూరు : శ్రీ విజయ దుర్గ అమ్మవారి షోడశి (16వ) శ్రీ చక్ర వార్షికోత్సవ వేడుకలను గూడూరు పట్టణంలోని పటేల్ వీధిలో ఉన్న శ్రీ సాయి సత్సంగ నిలయంలో ఈ నెల 20వ తేదీ నుండి నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు కోట ప్రకాశం, డాక్టర్ కోట సునీల్ కుమార్ స్వామి తెలిపారు. ఆదివారం వారు సత్సంగ నిలయంలో స్థానిక విలేకరులతో మాట్లాడారు. శ్రీ విజయ దుర్గా పీఠాధిపతులు, వెదురుపాక గురుదేవుల వారి దివ్య ఆశీస్సులతో 2008వ సంవత్సరం వైశాఖ పౌర్ణమి మహా పర్వదినం నాడు అభిజిత్ లగ్న కాలంలో గూడూరులోని సత్సంగ నిలయంలో శ్రీ చక్ర ప్రతిష్ట స్వయంగా గురుదేవుల దివ్య హస్తాలతో ప్రతిష్ట చేసి 16 ఏళ్ళు పూర్తయిన సందర్భంగా ఈ నెల 20వ తేదీ నుండి 22వ తేదీ వరకూ వార్షికోత్సవ వేడుకలు నిర్వహించనున్నట్లు తెలిపారు. తొలిరోజు 20వ తేదీన సోమవారం ఉదయం 9 గంటలకు శ్రీ మహా మృత్యుంజయ అమృత పాశుపత మహా రుద్రాభిషేక సహిత హోమం, సాయంత్రం 6 గంటలకు శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి శత్రుసంహార త్రిశతి హోమం విశేష రీతిలో నిర్వహించనున్నట్లు తెలిపారు. 21న మంగళవారం ఉదయం 9 గంటలకు శ్రీ సుదర్శన లక్ష్మీనరసింహస్వామి వారి మహాయాగం, సాయంత్రం 6 గంటలకు ఔషధ చక్ర నారాయణ మహా ధన్వంతరి యాగం, రాజశ్యామల మాతంగి, వారాహి అమ్మవారు, శ్రీ విజయ దుర్గ అమ్మవారి త్రిశతి హోమం నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే 22వ తేదీన చివరి రోజు బుధవారం వైశాఖ పౌర్ణమి పురస్కరించుకుని, ఉదయం 7 గంటలకు శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి జయంతి, సత్సంగం నిలయంలో స్వామి ప్రతిష్ట జరిగి మూడేళ్ళు పూర్తి వుతున్న సందర్భంగా స్వామివారికి చందనాభిషేకం నిర్వహిస్తామన్నారు. ఉదయం 9 గంటలకు మాతృ మూర్తులచే శక్తిమాల యాగం, 9.30 గంటలకు సౌందర్యలహరి సామూ హిక పారాయణం ఉంటుందన్నారు. ఆ వేళల్లోనే అమ్మవారికి 200 కేజీల చందనంతో అభిషేకం నిర్వహించనున్నట్లు తెలిపారు. సాయంత్రం 5 గంటలకు శ్రీ విజయ దుర్గా అమ్మవారి నక్షత్ర, నవగ్రహ పూర్వక ఆది దేవతా, ప్రత్యధి దేవతా సహిత మహా నవావరణ హోమం, మాతృమూర్తుల మంత్ర పఠనంతో నిర్వ హించనున్నట్లు తెలిపారు. భక్తులందరూ పై విశేష కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి అమ్మ కృపకు పాత్రులు కావాలని కోరారు. అమ్మ దయ ఉంటే అన్ని ఉన్నట్లే అని వారు తెలిపారు.

పీడిత వర్గాల ఆశాజ్యోతి పుచ్చలపల్లి సుందరయ్య

విశాలాంధ్ర - నాయుడుపేట : నాయుడుపేట సిఐటియు కార్యాలయం వద్ద పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి పురస్కరించుకుని ఆదివారం సుందరయ్య చిత్రపటం వద్ద కమ్యూనిస్టు నాయకులు నివాళులర్పించారు. ఈసందర్భంగా సిపిఎం పార్టీ కార్యదర్శి శివకవి ముకుంద మాట్లాడుతూ, తాడిత, పీడిత వర్గాల ఆశాజ్యోతి పుచ్చలపల్లి సుందరయ్య అని అన్నారు. స్వతంత్ర భారత ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని దక్షిణ భారతదేశం నుండి కేరళ అనేక రాష్ట్రాలలో పేద ప్రజల సమస్యలపై అనేక రకాలుగా పోరాటాలు చేశారు అని తెలిపారు. పార్లమెంటుకి సైకిల్లో పోయిన ఏకైక వ్యక్తి పుచ్చలపల్లి సుందరయ్యని అన్నారు. పేదప్రజలు తన బిడ్డల అనుకుని, తమకు బిడ్డలు పుడితే స్వార్థం పెరుగుతుందని పెళ్ళికి ముందు భార్యకు కుటుంబ నియంత్రణ చేయించి పెళ్లి చేసుకున్నారు అని తెలిపారు. కార్మికులు, కర్షకులకు అండగా ఉండి, ఎన్నెన్నో పోరాటాల నిర్వహించిన పుచ్చలపల్లి సుందరయ్య నేటి యువతకు ఆదర్శమని అన్నారు. సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు మునిరాజ మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య పేద ప్రజల కోసమే పుట్టాడని చిన్నతనం నుండే కుల మత విధానాలకు వ్యతిరేకంగా పోరాడే వాడిని తెలిపారు. ఈకార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు ఎస్ మహేష్ బాబు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పద్మమ్మ, గిరిజన సంఘం నాయకులు మణెమ్మ, తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్‌కు చెన్నూరు యువత సన్మానం

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు, ఎన్డీయే ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ను ఆదివారం చెన్నూరు గ్రామ యువకులు, నాయకులు, కార్యకర్తలు పట్టణంలోని అశోక్ నగర్ మాజీ ఎమ్మెల్యే నివాసంలో ఘనంగా సన్మానించారు. రాబోయే ఎన్నికల ఫలితాలలో అధిక మెజారిటీతో గెలుస్తారని, చెన్నూరులో ఎక్కువ పోలింగ్ నమోదు అయిందని, అందరం కలసి పనిచేశామని సునీల్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. టీడీపీకే అధిక మెజారిటీ వస్తుందని, ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు, శాసన సభ్యులుగా సునీలన్న విజయఢంకా మోగిస్తారని ధీమా వ్యక్తం చేశారు. నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మట్టం మురళి, మట్టం శ్రావణి రెడ్డి, కటికాల శ్రీనివాసులు, యువత కృష్ణ మూర్తి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ సీఆర్. రెడ్డి ఆసరా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

సింహపురి రెడ్డి సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి పేట వెంకట కృష్ణారెడ్డి

విశాలాంధ్ర - గూడూరు : డాక్టర్ సీఆర్. రెడ్డి ఆసరా పథకాన్ని లబ్దిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని సింహపురి రెడ్డి సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి పేట వెంకట కృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం గూడూరు పట్టణంలోని డీఎస్ఆర్ కమ్యూనిటీ హాలులో ఎస్ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో డాక్టర్ సి. జనార్దన్ రెడ్డి, డాక్టర్ రోహిణమ్మ దంపతుల దాతృత్వంతో డాక్టర్ సిఆర్ రెడ్డి ఆసరా పథకం కింద పట్టణంలో నిరాదరణకు గురైన వృద్ధులకు నెలకు సరిపడా నిత్యావసర వస్తువుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సంఘ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పేట వెంకటకృష్ణ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ సిఆర్. రెడ్డి పేరు మీద ఏర్పాటు చేసిన డాక్టర్ సిఆర్. రెడ్డి ఆసరా పథకాన్ని లబ్దిదారులందరూ కూడా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇటువంటి మంచి కార్యక్రమానికి ప్రాణం పోసి సంఘ అభివృద్ధికి కృషి చేస్తున్నటు డాక్టర్ సి. జనార్దన్ రెడ్డి, రోహిణి దంపతులకు సింహపురి రెడ్డి సంక్షేమ సంఘం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ మండల శాఖల నుంచి వచ్చిన లబ్దిదారులందరికీ కూడా నెలవారికి సరిపడా ఫల సరుకులను అందించారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు కే. సనత్ కుమార్ రెడ్డి, ప్రజేంద్ర రెడ్డి, రాఘవరెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, హరినాధ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కల్పవృక్ష వాహనంపై శ్రీ గోవిందరాజస్వామివారి వైభవం

విశాలాంధ్ర- తిరుపతి : తిరుపతి శ్రీ గోవిందరాజస్వామివారి బ్రహ్మోత్సవాల్లో నాలుగో రోజైన ఆదివారం ఉదయం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ గోవిందరాజస్వామివారు కల్పవృక్ష వాహనంపై భక్తులను కటాక్షించారు. ఉదయం 7 నుండి 9 గంటల వరకు వాహనసేవ వైభవంగా జరిగింది. వాహనం ముందు గజరాజులు నడుస్తుండగా, భక్తజన బృందాల కోలాటాలు, మంగళవాయిద్యాల నడుమ భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. ప్రకృతికి శోభను సమకూర్చేది చెట్టు. అనేక విధాలైన వృక్షాలు సృష్టిలో ఉన్నాయి. అందులో మేటి కల్పవృక్షం. ఇతర వృక్షాలు తమకు కాచిన ఫలాలను మాత్రమే ప్రసాదిస్తాయి. అలాకాక కల్పవృక్షం వాంఛిత ఫలాలనన్నింటినీ ప్రసాదిస్తుంది. సముద్రమథనంలో సంకల్ప వృక్షంగా ఆవిర్భవించిన దేవతావృక్షం కల్పవృక్షం. భక్తుల కోరికలు తీర్చే స్వామివారు ఈ కల్పవృక్షాన్ని అధిరోహించి భక్తులను అనుగ్రహిస్తాడు. అనంతరం ఉదయం 9.30 నుండి 10.30 గంటల వరకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ గోవిందరాజస్వామివారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం వేడుకగా నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనాలతో అభిషేకం చేశారు. సాయంత్రం 5.30 నుండి 6 గంటల వరకు ఊంజల్‌సేవ వైభవంగా జరగనుంది. రాత్రి 7 నుండి 9 గంటల వరకు సర్వభూపాల వాహనంపై స్వామివారు భక్తులను కటాక్షించనున్నారు. మే 20న గరుడసేవ :శ్రీ గోవిందరాజస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి 7 నుండి 10 గంటల వరకు గరుడసేవ వైభవంగా జరుగనుంది. వాహనసేవలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్ద జీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్‌స్వామి, ఆగమ సలహాదారులు సీతారామాచార్యులు, మోహన రంగాచార్యులు, ఆలయ డెప్యూటీ ఈవో శాంతి, సూపరింటెండెంట్ నారాయణ, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ రాధాకృష్ణ పాల్గొన్నారు.

వినికిడి యంత్రాలు పంపిణీ

విశాలాంధ్ర-గంగవరం : పలమనేరు నియోజకవర్గం లో వినికిడి సమస్య గల పిల్లలకు తెలుగు సాహిత్య సంస్కృతి సమితి కళామందిరంలో వినికిడి యంత్రాలను ఉచితంగా అందించారు. బెంగళూరుకి చెందిన జాయినింగ్ ద డాట్స్ ఫౌండేషన్ వారు ఆరు లక్షల రూపాయలు విలువ గల యంత్రాలను మొదటి విడతగా 18 మందికి అందించారు భవిష్యత్తులో వినికిడి సమస్య ఉన్న పిల్లలందరికీ అందిస్తామన్నారు ఈ కార్యక్రమంలో జె టి డి నిర్వాహకులు ధనంజయ విజయ్ తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్ష కార్యదర్శులు తులసినాథం నాయుడు, పుష్ప, డాక్టర్ మాధవ రాజారెడ్డి మండల విద్యాశాఖ అధికారులు వేణుగోపాల్ రెడ్డి బాల సుందరం, సాయి లీల, ప్రధానోపాధ్యాయులు ఉమామహేశ్వర్ రెడ్డి భవిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

వీరబ్రహ్మేంద్ర స్వామి దేవస్థానం నందు అన్నదానం

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : తిరుపతి జిల్లా సూళ్లూరుపేట లోని జిఎన్టి రోడ్, మహాదేవ నగర్ లో వెలసి ఉన్న విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి 12వ ఆరాధన మహోత్సవంలో భాగంగా ఆదివారం పేదలకు అన్నదాన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు దీనికి ఉభయ దాతలుగా పి. చంద్రయ్య ఆచారి, మాధవ ఆచారి, భాస్కరాచార్యులు వ్యవహరించారు. స్వామివారికి రకరకాల పూలతో అలంకరణ చేశారు దీనికి విరాళాధాతగా ఎం. తిరుపతిరెడ్డి (గోమతి స్వీట్ స్టాల్) వ్యవహరించారు. శ్రీ డాన్స్ అకాడమీ వారిచే ఏర్పాటు చేసిన సాంస్కృతి కార్యక్రమాలు అందర్నీ అలరించాయి. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు చిట్టేటి పెరుమాలు మాట్లాడుతూ 17వ తారీకు నుండి 19 వ తారీకు వరకు ఈ ఆరాధన ఉత్సవాలను ఘనంగా నిర్వహించినందుకు తోడ్పడిన దాతలకు, కార్యక్రమంలో సహాయ సహకారాలు అందించిన మిత్రులకు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బట్టా సుబ్రమణ్యం యాదవ్, సిహెచ్ రామదాసు, వేమన బోయిన చెంగయ్య యాదవ్, సిహెచ్ గజేంద్ర, అలవల వెంకట శ్రీనివాసులు, నల్ల గుంట మురళి తదితరులు పాల్గొన్నారు.

కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి-ఘనంగా నివాళులు

విశాలాంధ్ర-తిరుపతి: దక్షిణ భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమ నేత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి నేడు యశోద నగర్ లోని సిపిఎం జిల్లా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు మాట్లాడుతూ దేశానికి రాష్ట్రానికి నేడు సుందరయ్య స్ఫూర్తిదాయక విధానాల ఆవశ్యకత పెరిగిందన్నారు. సుందరయ్య మన పక్క జిల్లా నెల్లూరు ప్రాంతంలోని అలగానిపాడు లో జన్మించి దేశం గర్వపడే విధంగా ప్రజా పోరాటాలు నడిపి కమ్యూనిస్టు పార్టీ వ్యవస్థాపలో నూ స్వాతంత్రోద్యమంలోనూ క్రియాశీలకంగా పని చేసిన వ్యక్తి సుందరయ్య ని అన్నారు. జమీందారీ విధానానికి వ్యతిరేకంగా పోరాటాలు వీర తెలంగాణ సాయుధ పోరాటం కుల వివక్షకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు చేసినటువంటి మహోన్నత మైన వ్యక్తి సుందరయ్య ని అన్నారు. రాష్ట్రం పైన దేశం పైన స్పష్టమైన అవగాహన సమస్యల పట్ల అధ్యయనం చేయడంలో సుందరయ్య యొక్క వ్యక్తిత్వ మహోన్నతమైనది ఈనే పద్యంలోనే విశాలాంధ్రలో ప్రజారాజ్యం అనే గ్రంథం తెలుగు ప్రజల హృదయ స్పందనగా మారిందన్నారు. స్వాతంత్రానంతరం ప్రజాస్వామ్య వ్యవస్థ ఎన్నికలు అమలులోకి వచ్చిన తర్వాత 19 51 ప్రథమ పార్లమెంటులో కమ్యూనిస్టు పార్టీ ప్రధాన ప్రతిపక్షంగా అవతరించింది ఆంధ్రప్రదేశ్ తెలంగాణ నుండి ఎక్కువ మంది ఎంపీలు ఎన్నికయ్యారు సుందరయ్యే ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా ఎన్నికయ్యారని తెలియజేశారు. సిపిఐఎం పార్టీ ప్రధాన కార్యదర్శిగా రాష్ట్ర కార్యదర్శిగా ఎంపీ ఎమ్మెల్యేలుగా పనిచేసినటువంటి ఘనత ప్రజల తరఫున నిజాయితీగా మాట్లాడిన ఘనత సుందరయ్య గారికి దక్కుతుందన్నారు. పార్టీ కోసం ప్రజల కోసం తన దేవదాస్తిని ప్రజలకు పంచారని వివాహనంతరం పిల్లలు పుడితే ఉద్యమానికి ఆటంకం కలుగుతుందన్న ఉద్దేశంతో పిల్లల సైతం వద్దనుకుని కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేసుకున్నటువంటి గొప్ప త్యాగశీలి లీల సుందరయ్య ని కొనియాడారు. అలాంటి మహోన్నతమైన వ్యక్తి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అడుగుజాడల్లో మేమంతా పయనిస్తామని ఆయన ఆశయాలు ముందుకు తీసుకెళ్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు భగత్ జై చంద్ర సాయి లక్ష్మి మాధవ్ కే వేణుగోపాల్ బుజ్జి ఎం డి శ్రీనివాసులు మల్లికార్జున్ రావు రవి అక్బర్ ప్రసన్న శ్రీనివాసులు పాల్గొన్నారు.

పుచ్చలపల్లి సుందరయ్య ఆశయ సాధనకు కృషి చేద్దాం

విశాలాంధ్ర-పలమనేరు : పుచ్చలపల్లి సుందరయ్య ఆశయ సాధనకు అంకితమై పని చేసినప్పుడే ఆయనకు నిజమైన నివాళులు అని సిపిఎం జిల్లా నాయకులు గిరిధర్ గుప్తా, ఓబుల్ రాజు,భువనేశ్వరి లు తెలిపారు. ఆదివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య 39 వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. పుచ్చలపల్లి సుందరయ్య.. నిజాయతీకి మారుపేరుగా ఉదహరించే మహానాయకులలో ఒకరు. ఈయన 1913లో నెల్లూరు అలగానిపాడులో జన్మించారు. స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని జైలుకెళ్లారు. కమ్యూనిస్టు పార్టీలో చేరి నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడారు. ప్రజాసేవకు నిబద్ధుడై పిల్లల్ని సైతం కనలేదు. చట్టసభలకు సైకిల్పై వెళ్లిన నిరాడంబరుడు. నిస్వార్థంగా ప్రజాసేవ చేసి చరిత్ర పుటల్లో నిలిచిన ఈ ఎర్రసూరీడు 1985 మే19న అస్తమించారు. సుందరయ్య జీవిత చరిత్ర కలిగిన అనేక పుస్తకాలు ఉన్నాయి నేటి యువకులు కమ్యూనిస్టు నాయకులు అధ్యయనం చేసి భవిష్యత్తులో పనిచేసినప్పుడే సుందరయ్య కు మనం ఇచ్చే నిజమైన నివాళులు అర్పించటం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలు గుర్తు చేసుకుంటూ పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సభ్యులు శ్రీ రామయ్య, సంజయ్ శర్మ, నరసింహులు, లక్ష్మయ్య ,మహిళా సంఘాలు ఖైదీనిషా, సరోజమ్మ ,ధనమ్మ, జయంతి, హరి తదితరులు పాల్గొన్నారు.

బలిజ సంఘంచే అమ్మవారికి అభిషేకం

విశాలాంధ్ర - పలమనేరు : బలిజ అభ్యుదయ సేవా సంఘంచే గంగమ్మ గుడి నందు అమ్మవారికి అభిషేక కార్యక్రమాన్ని ఆసంఘ అధ్యక్షులు పిజేసి బాబు, ప్రధాన కార్యదర్శి ఏ.కె. కిరణ్ కుమార్ నిర్వహించారు. ఆదివారం ఉదయం ఎంబిటిరోడ్డు నందుగల శ్రీకృష్ణదేవరాయల వారి విగ్రహం వద్ద నుంచి మేళ తాళాలతో, పిల్లంగోవులతో, కోలాటాలతో, చెక్కభజనలతో, బళ్లారి డ్రమ్స్ లతో, కళాకారులతో శ్రీ వేణుగోపాలస్వామి వారి ఆలయానికి చేరుకుని అక్కడ పూజా కార్యక్రమాలు నిర్వహించి అక్కడ నుండి పలమనేరు పట్టణ పురవీధులలో అంగరంగ వైభవంగా ర్యాలీ గా బయలుదేరి శ్రీశ్రీశ్రీ తిరుపతి గంగమ్మ దేవాలయమునకు చేరుకొని అమ్మవారి అభిషేక సేవలో పాల్గొన్నారు. బలిజకులస్తులు మరియు బలిజ అభ్యుదయ సేవా సంఘం సభ్యులందరూ సాంప్రధాయ వస్త్రాలతో సపరివారస కుటుంబసమేతంగా పాల్గొని అమ్మవారి సేవలో తరంతించినట్లు తెలిపారు. అభిషేక సేవ అనంతరం భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

సదాశివేశ్వర స్వామి వారి కల్యాణోత్సవం

పాల్గొన్న మంత్రి ఆర్కే రోజా

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : రాష్ట్ర పర్యటక సాంస్కృతిక వ్యవహారాల యువజన సర్వీసుల మరియు క్రీడ శాఖ మంత్రి ఆర్కే రోజా పుత్తూరు పట్టణంలో వెలసిన కామాక్షి సమేత శ్రీ సదాశివేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవములు పాల్గొన్నారు. శ్రీ కామాక్షి సమేత శ్రీ సదాశివేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవానికి విచ్చేసిన మంత్రి రోజా ఆలయ ధర్మకర్త మండలి వారు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలు సమర్పించారు ఆలయంలో వేదమంత్రాలతో విశేష పూజలు నిర్వహించి పూజారులు ఆశీర్వదించారు .అనంతరం స్వామి అమ్మవార్ల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. శివుని ఆశీస్సులతో జగనన్న రెండోసారి ముఖ్యమంత్రిగా తాను మూడోసారి శాసన సభ్యురాలుగా హ్యాట్రిక్ కొట్టాలని స్వామి అమ్మవార్లను కోరుకున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

2005 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

విశాలాంధ్ర-పుత్తూరు టౌన్ : ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ 18 సంవత్సరాలు గడిచిన ఇప్పటికే మమ్మల్ని గుర్తించి ఆహ్వానించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు ప్రతి ఒక్కరు ఎక్కడ ఉన్నా ఏ వృత్తిలో ఉన్న మరెన్నో ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు ఉపాధ్యాయులుగా మేమందరం సమానంగానే విద్యార్థులు ను చూస్తామని అందరికి ఒకేలాగనే చదువు చెప్తామని తెలిపారు మమ్మల్ని గుర్తించే విధంగానే ఇంట్లో మీ తల్లిదండ్రులను కూడా మీ ఫ్యామిలీని కూడా చూడాలని గౌరవించాలన తెలిపారు మిమ్మల్ని అందరిని చూడడం మీతో కలవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా పూర్వవిద్యార్థి సాంబ 5 ఫ్యాన్లు చేస్తామని స్వచ్ఛందంగా తెలిపారు పాఠశాలకి ఏ అవసరం వచ్చినా ముందుండి సహకరిస్తామని విద్యార్థులు తెలిపారుఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జై దేవ్, హేమలత, రోజారాణి, సుప్రసన్న హరిత, మహాలక్ష్మి, సుజాత విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎర్ర సూరీడు సుందరయ్యకు ఘననివాళి

విశాలాంధ్ర-బిట్రగుంట: చరిత్రపుటల్లో ఎర్రసూరీడుగావెలుగొందిన నిడారం బరుడు నిస్వార్థ సేవకుడైన పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతిని ఆదివారం బోగోలులో ఘనంగా నిర్వహించారు విశ్వనాథరావుపేటలోని కామ్రేడ్ కె ఎల్ నరసింహం భవనంలో నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో సిపిఎం నాయకులు మాట్లాడుతూ సుందరయ్య స్వాతంత్ర్య సమరయోధుడని కమ్యూనిస్టు పార్టీలో ఉంటూ నిజాం పాలనకు వ్యతిరేకంగా ఎన్నో పోరాటాలు చేసి జైలు జీవితం కూడా అనుభవించాడని చట్టసభలకు సైతం సైకిల్ పై వెళ్లిన నిరాడంబరుడు అన్నారు పై కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎస్.కె రెహనా బేగం తుమ్మల వెంకయ్య బాదుల్లా రామ్ తుల్లా చిన్న కొండయ్య ఎల్లయ్య భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

వాకర్స్ ఆధ్వర్యంలో బిట్రగుంట వైద్యులకు ఘన సన్మానం

విశాలాంధ్ర-బిట్రగుంట : రైల్వే క్రీడా మైదానంలో ఆదివారం బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు స్పర్జన్ రాజు ఆధ్వర్యంలో బిట్రగుంటకు చెంది ఉండి వివిధ ప్రాంతాలలో సేవలందిస్తున్న 16 మంది వైద్యులను ఘనంగా సన్మానించారు. వైద్యులందరూ వాకర్స్ అసోసియేషన్ లో సభ్యులుగా ఉండడంతో పాటు స్వచ్ఛంద సేవకులుగా అవసరాన్ని బట్టి పేదలకు ఉచిత వైద్యం అందిస్తూ ఎన్నో పర్యాయాలు వైద్య శిబిరాలు బ్లడ్ క్యాంపులు నిర్వహించారు. వీరి సేవలను గుర్తించి వాకర్స్ అసోసియేషన్ తరపున ఉడతా భక్తిగా చిరు సత్కారం చేశామన్నారు. తమ అభ్యర్థనను మన్నించి దూర ప్రాంతాల నుండి కూడా వచ్చిన వైద్యులకు ధన్యవాదాలు తెలిపారు పై కార్యక్రమంలో సన్మాన గ్రహీతలైన మండలంలోని వైద్యులతో పాటు అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కప్పరాళ్ల తిప్పలో కార్డెన్ సెర్చ్

విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలు మండలంలోని కప్పరాళ్లతిప్పలో ఆదివారం సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగభూషణం ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఎన్నికల అనంతరం రాజకీయ పార్టీలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడకుండా చర్యలు చేపట్టడంలో భాగంగా ఈ తనిఖీలు నిర్వహించినట్లు తెలిసింది. గ్రామంలో అపరిచిత వ్యక్తులు అనుమానాస్పద వస్తువులేమీ దొరకలేదని సరైన ధ్రువపత్రాలు లేని ఏడు మోటారు బైకులను స్వాధీన పరచుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ తో పాటు దగదర్తి ఎస్సై మర్రి నాయుడు అల్లూరు ఎస్సై శ్రీనివాసులు రెడ్డి బిట్రగుంట పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ జెండా రెపరెపలాడుటలో..

ఆ సామాజిక వర్గం కృషి అనిర్వచనీయం

విశాలాంధ్ర - కావలి : టీడీపీ జెండా కావలి లో రెపరెపలాడుటలో కమ్మ వారి కృషి అనిర్వచనీయమని ఎన్డీఏ కూటమి కావలి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి అన్నారు. కమ్మవారి సేవా సమితి ఆధ్వర్యంలో కమ్మ సోదరులు ఆదివారం కావ్య క్రిష్ణారెడ్డిని వారి నివాసంలో కలిశారు. శాలువా, బొకేలతో ఆయనను సత్కరించారు. అనంతరం కమ్మవారి సేవా సమితి నాయకులు మాట్లాడుతూ కావ్య క్రిష్ణారెడ్డి భారీ మెజారిటీతో గెలుపొందబోతున్నారని తెలిపారు. కావలి లోని అరాచక పాలన పోయి ప్రశాంత కావలి రాబోతుందన్నారు. కావలిలో రౌడీయిజాన్ని అణిచివేసి కావలిని ప్రశాంతంగా ఉంచడం జరుగుతుందన్నారు. కావ్య క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం జెండా తమదిగా భావించి నిద్రాహారాలు మాని, కావలిలో తెలుగుదేశం పార్టీకి పట్టం గట్టి చంద్రబాబుకు కావలిని కానుకగా ఇవ్వబోతున్న కమ్మ సోదరసోదరీమణులకు ప్రత్యేకంగా ధన్యవాదములు తెలియజేస్తున్నానని అన్నారు. రాజకీయ, అధికార పదవుల్లో సముచిత స్థానం కల్పిస్తానని తెలిపారు. ఏళ్లవేళలా అందుబాటులో ఉంటానని, ఏ సమస్య వచ్చిన పరిష్కరిస్తానని అన్నారు. టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాలేపాటి సుబ్బానాయుడు మాట్లాడుతూ కల్మషం లేకుండా, నిజాయితీగా ఐక్యత తో మనం కష్టపడి పనిచేసి కావలి లో కావ్య క్రిష్ణారెడ్డి ని గెలిపిస్తున్నామని, చిన్న చిన్న విషయాలు పక్కన పెట్టి కావ్య విజయానికి దోహదం చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదములు తెలియజేస్తున్నామని తెలిపారు.

సాగరంలో పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి వేడుకలు

విశాలాంధ్ర-అనంతసాగరం : అనంతసాగరం మండల కేంద్రంలో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి వేడుక కార్యక్రమాన్ని ఆదివారం సిపిఎం స్థానిక మండలకమిటి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిపిఎం జిల్లాకమిటి సభ్యులు మంగలపుల్లయ్య హాజరయ్యారు. తొలుతగా సిపిఎం మండల కమిటీ సభ్యులు డాక్టర్ సుబ్బరాయుడు, వేము పెంచలయ్య కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లాకమిటి సభ్యులు మంగలపుల్లయ్య మాట్లాడుతూ నేటి రాజకీయనాయకులు, ప్రజాప్రతినిధులు కామ్రేడ్ సుందరయ్య జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. సుందరయ్య తన జీవితాన్ని సిపిఎంకి, ప్రజలకు అంకితం చేశారని తెలిపారు. దక్షిణ భారతదేశంలో సిపిఎంఏర్పాటు చేసి కామ్రేడ్ సుందరయ్య తొలి సిపిఎం జాతీయకార్యదర్శిగా ఉన్నారన్నారు. తన యావాదాస్తిని పేదప్రజలకు ఇచ్చేసిన త్యాగమూర్తని కొనియాడారు. సుందరయ్య స్ఫూర్తితో దేశంలో మతతత్వాన్ని వ్యతిరేకంగా పోరాటాలు చేయాలన్నారు. అనంతరం సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు గాడి సుధాకర్ మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించి ప్రజలకు మజ్జిగ పంచారు ఈ కార్యక్రమంలో సిపిఎం అనంతసాగరం మండల కార్యదర్శి అన్వర్ బాషా, సిపిఎం మండల కమిటీ సభ్యులు ఉప్పలపాడు మస్తాన్,సత్తార్, జక్రయ్య, ఫక్రూస, బాలేష్ మరియు పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

పత్రికల్లో వార్తలపై విద్యార్ధులకు ధనమ్మ అవగాహన

విశాలాంధ్ర - రాపూరు : రాపూరు లోని గ్రంథాలయ అధికారిని జే ధనమ్మ ఆధ్వర్యంలో వేసవి శిక్షణ శిబిరాల్లో భాగంగా ఆదివారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు దినప త్రికలు, వార్త పత్రికలు, పక్ష పత్రికలు, వార పత్రికలు, నెల పత్రిక లు వాటిల్లో వచ్చే వ్యాసాలు గూర్చి వార్తల గూర్చి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సహాయకుడు కే వెంక టేశ్వర్లు పాఠకులు ఉన్నారు.

బ్రహ్మోత్సవాలలో గ్రామీణ వైద్యుల ఉచిత వైద్యశిబిరం-డాక్టర్ కందుకూరు బ్రదర్స్

విశాలాంధ్ర - రాపూరు : రాపూరు మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన క్షేత్రంలో ఈనెల 19 వతేది నుండి 25 వరకు జరుగు బ్రహ్మోత్సవాలకు వచ్చు భక్తుల అరోగ్య సంరక్షణ కు గత 30 సంవత్సరంల నుండి రాపూరు స్థానికు లైన డాక్టర్లు కందుకూరు బ్రదర్స్ డాక్టర్ కందుకూరు చంద్రశేఖర్,డాక్టర్ కందుకూరు మస్తాన్ బాబులు వారి తల్లిదండ్రులైన కీర్తిశేషులు డాక్టర్ కందుకూరు కృష్ణయ్య,రామసుబ్బమ్మల జ్ఞాపకార్థం ఈ నెల 20 తేది నుండి 23 తె దివరకు కార్పొరేట్ డాక్టర్ చె కందుకూరు గ్రామిణ వైద్యుల మేగా ఉచి త వైద్యశిబిరంలో ఉచితంగా పరీక్ష లు ఉచితంగా మందులు,ఓఆర్ఎస్ పానీయ ప్యాకెట్లు అందించడం జరుగుతుందన్నారు. గత 30 సంవత్సరాల నుండి బ్రహ్మోత్స వాలలో ఉచిత వైద్యశిబిరం- మందులు భక్తులకు ఉచిత వైద్యశేవలం దిస్తున్నామనిడాక్టర్లు కందుకూరు బ్రదర్స్ డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ మస్తాన్ బాబు తెలియజేసారు.

రాపూరు గ్రామ దేవత రాపూరమ్మకు ఘనంగా నెల పొంగళ్ళు

విశాలాంధ్ర - రాపూరు : రాపూరు గ్రామ దేవత రాపూరమ్మ కు గతనెల 19, 20,21తేదులలో జాతర (కోలుపు) వైభవంగా జరిగింది.జాతర జరిగి నెలైంది. ఆదివారం నెల అయినందున రాపూరమ్మకు ప్రత్యేక పూజలు నెల పొంగళ్ళు మహిళలు రాపూరమ్మ దెవాలయంలో మొక్కు లు తీర్చుకున్నారు. పొంగళ్ళు పెట్టి అమ్మవారికి నైవేద్యం సమర్పించి తమ కోర్కెలు తీర్చ మని మొక్కు లు మొక్కు కోని అమ్మవారి తీర్దం ప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులయ్యారు.

నిజాయితీకి నిలువుటద్దం నీలం సంజీవరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: భారత మాజీ రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి నిజాయితీకి నిలువుటద్దం వంటి వారని పీసీసీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి కొనియాడారు. వేంపల్లెలో ఆదివారం నీలం సంజీవరెడ్డి 111వ జయంతి వేడుకలను ఆ పార్టీ నాయకులు మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంజీవరెడ్డి చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు. అనంతరం తులసిరెడ్డి మాట్లాడుతూ నిక్కమైన మంచి నీలమొక్కటి చాలు తుళుకు బెలుకు రాళ్లు తట్టెడేల అన్న వేమన చాటు పద్యం భావాన్ని నీలం సంజీవరెడ్డి నిజం చేశారన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని నాలుగేళ్ల జైలు జీవితం గడిపారన్నారు. రెండు పర్యాయాలు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, కేంద్ర మంత్రిగా, లోక్‌సభ స్పీకరుగా రాష్ట్రపతిగా ఉన్నత పదువులు అలంకరించారన్నారు. దేశానికి సంజీవరెడ్డి అందించిన సేవలు ప్రజలు కలకాలం గుర్తుంచుకుంటారన్నారు.

ఘనంగా సుందరయ్య వర్ధంతి: ప్రముఖ కమ్యూనిస్టు నాయకులు స్వర్గీయ పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి వేడుకలను వేంపల్లె కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ తులసిరెడ్డి మాట్లాడుతూ పార్లమెంటులో ప్రతిపక్ష నాయకుడిగా ఉంటూ సైకిల్‌పై వెళ్లి నిరాడంబరుడని కొనియాడారు. ఆయన నిరాడంబరత నేటి రాజకీయ నాయకులకు ఆదర్శం కావాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సుబ్రమణ్యం, బాబు, రామకృష్ణ, సుబ్బరాయుడు, బాలం సుబ్బరాయుడు, వేమయ్య, శివ, అమర్, ఉత్తన్న, వినయ్, రాజు, రైతు నాయకుడు నర్రెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

రెండు షాపుల్లో రూ 70 వేలు చోరీ

విశాలాంధ్ర - రామాపురం: మండల కేంద్ర మైన రామాపురంలో మూడు రోడ్ల కూడలి లో శనివారం రాత్రి రెండు షాపులకు తాళాలు పగలగొట్టి దాదాపు రూ 70 వేలు రూపాయల చోరీకి గురైనట్లు ఎస్సై వి ఎల్ ప్రసాద్ రెడ్డి తెలిపారు. పోలీసులు ఇచ్చిన కథల మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. రామాపురం పోలీస్ స్టేషన్కు కూత వేటు దూరంలో లక్కిరెడ్డిపల్లె క్రాస్ రోడ్డు లో ఉన్న ఆర్ఎంపీ డాక్టర్ గంప వెంకటరమణ మందుల షాపు లో. బాదుల్లా స్వీట్ బేకరీ దుకాణం షాపుల్లో తాళాలు పగలగొట్టి చోరీ చేశారని అన్నారు. ఈ రెండు షాపుల తాళాలు పగలగొట్టి దాదాపు రూ 70 వేలు రూపాయల వరకు చోరీ చేసినట్లు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారన్నారు. సీసీ కెమెరాలు ద్వారా దొంగతనం చేస్తున్న వారిని త్వరలో గుర్తించి దొంగలను పట్టుకుంటామ న్నారు.ఈ విషయం పై రాత్రులు పూట ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వి ఎల్ ప్రసాద్ రెడ్డి తెలిపారు.

గొడవలు చేస్తే కఠిన చర్యలు : ఎస్సై

విశాలాంధ్ర-సిద్దవటం : మద్యం సేవించి గొడవలు చేస్తే కఠిన చర్యలు తప్పవని సిద్దవటం ఎస్సై పెద్ద ఓబన్న హెచ్చరించారు. మండల కేంద్రమైన సిద్దవటంలో శనివారం ఆయన మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశా యన్నారు. ఎన్నికల అనంతరం కూడా రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు హింసకు తావు లేకుండా చూడాల ని పిలుపునిచ్చారు. గ్రామాల్లో మద్యం సేవించి ఒకరినొకరు దూషించుకున్నట్లు, గొడవ పడినట్లు తమ దృష్టికి వచ్చినా చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. ఎన్నికల నేపథ్యంలో ఒక సారి కేసుల్లో ఇరుక్కుంటే కోర్టుల చుట్టూ తిరగాల్సి ఉంటుందన్నారు. యువత కూడా ఘర్షణలకు దూరంగా ఉండాలని కేసుల్లో ఇరుక్కుంటే ఇక భవిష్యత్తులో ఉద్యోగ, ఉపాధి మార్గాలు ఉండవని తెలిపారు.

ఎన్నికల అలవెన్సులు ఇవ్వాలి: ఏఐటీయూసీ

విశాలాంధ్ర-కడప రూరల్ : రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 13వ తేదీ జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో అన్ని పోలింగ్ కేంద్రాలలో విధులు నిర్వహించిన ఆశా కార్యకర్తలకు ఎన్నికల అలవెన్స్ తక్షణం చెల్లించాలని ఏఐటియుసి ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షు రాలు పి సుభాషిణి ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఆశాయూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు గుంటి వేణుగోపాల్ జిల్లా అధ్యక్షురాలు న్యూ మరియమ్మలు డిమాండ్ చేశారు. ఆదివారం ఏఐటీయూసీ జిల్లా కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల కమిషన్ 06-06-2023 వ తేదీన నెం 454/ఐఎన్ఎస్‌టి/ఇపిఎస్/2023 అలవెన్స్ టిఏ/డిఏ ఇచ్చినట్లు ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని అన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ వారు కూడా 27-04-2024 వ తేదీన మెమో నెం3476/ 2023 గా ఎన్నికల పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహించిన ప్రతి ఆశా కార్యకర్తకు 5 వందలు రూపాయలు ఇవ్వాలని ఉత్తర్వులు జారీ చేసి ఉన్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అనేక జిల్లాలలో ఎన్నికల విధులు నిర్వహించిన ఆశా కార్యకర్తలకు అలవెన్సు లు చెల్లించడం లేదు. జిల్లాలలో మీకు అలవెన్సులు ఇచ్చేటందుకు నిధులు విడుదల చేయలేదని తెలియజేయ డం ఆశా కార్యకర్తల శ్రమను నిరంతరం దోపిడీ చేస్తు న్నారు. తప్ప వారికి ఇవ్వవలసిన అలవెన్స్ ఇవ్వ కుండా కాలయాపన చేయడం వారి ఉసురు పోసుకోవడం జరుగుతుం దని అన్నారు. ఇప్పటికీ కడప జిల్లాలో ఏ ఒక్కరికి కూడా అలవెన్స్ ఇచ్చినటువంటి పాపాన పోలేదని గతంలో 10వ తరగతి ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలలో విధులు నిర్వహించినప్పుడు టీకీ వాటికి కూడా అల వెన్స్ ఇవ్వలేదని అన్నారు. కరోనా కాలంలో కేంద్ర ప్రభు త్వం నెలకు వెయ్యి రూపాయలు ప్రకారంఅదనపు వేతనం 6 నెలలది 6 వేల రూపాయలు విడుదల చేసినప్పటికీ మొత్తం కూడా ఇంతవరకు చెల్లించలే దని లెప్రసీ అలవెన్స్ను కూడా ఇవ్వలేదన్నారు.ఇది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం కాదా అని ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా ఆశాకార్య కర్తలకు ఇవ్వవలసిన పెండింగ్లో ఉన్న అలవెన్స్ మొత్తాలను తక్షణం చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనియెడల రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ విలేఖర్ల సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు పి చంద్రశేఖర్ ,అమ్ములు పాల్గొన్నారు.

సమ్మర్ క్యాంప్ ప్రారంభం

విశాలాంధ్ర - కమలాపురం : నగరం లోని శ్రీ వాసవి కన్యకాపర పరమేశ్వరి దేవస్థానం నందున ప్రతి ఒక్క విద్యార్థి విద్యార్థులకు ఉచిత సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు ఆర్యవైశ్య సంఘ నాయకులు రెడ్డి సురేష్ ఆదివారం ఓ ప్రకటనలో తెలియజేస్తూ హరే కృష్ణ హరే రామ్ అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘం ఇస్కాన్ ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమ్మర్ క్యాంపుకు బాల బాలికలు ఐదో తరగతి నుండి పదో తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులని ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉచిత సమ్మర్ క్యాంపు నిర్వహిస్తారని తెలిపారు. శ్రీ వాసవి కన్యకాపరి పరమేశ్వరి ఆలయం నందున ఉచిత సమ్మర్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సమ్మర్ క్యాంపు నందు భగవతి శ్లోకపట్టణం తదితర అనేక ప్రత్యేక తరగతులు ఉంటాయన్నారు. తరగతులు ముగిసిన సమయంలో అల్పాహారం ఏర్పాటు చేశామన్నారు. నేటి నుండి క్లాసులు ప్రారంభమై జూలై నెల పదో తేదీ వరకు సమ్మర్ క్యాంపు నిర్వహిస్తారన్నారు. శ్లోక పట్టణం అనేక అంశాలు విద్యార్థులు పాల్గొని ప్రథమ ద్వితీయ తృతీయతో పాటు పది ప్రోత్సాహ బహుమతులు ఉన్నాయన్నారు. సంప్రదించాల్సిన చరవాణి నెంబర్ 96187292272.8171327684 గల నెంబర్లకు సంప్రదించాలని వారు పేర్కొన్నారు. అలాగే స్థానిక రెడ్డి సురేష్ లేదా ఆర్యవైశ్య నాయకులు సంప్రదించాలని ఆయన కోరారు.

శతాధిక వృద్ధురాలు శంఖుపల్లి చెన్నమ్మ మృతి

విశాలాంధ్ర - కమలాపురం : నగరంలోని సొసైటీ కాలనీకి చెందిన. శంఖు పల్లి చెన్నమ్మ (102) శనివారం అర్ధ రాత్రి చికిత్స పొందు తూ మృతి చెందినట్లు మృతురాలు మనవడు వేణుగోపాల్ రెడ్డిలు తెలిపారు. నగ రంకు చెందిన శతాధిక వృద్ధ రాలు శంఖుపల్లి చెన్నమ్మ (102) ఆదివారం మృతి చెందారు. శతాధిక వృద్ధురాలు అయినప్పటికీ సాధారణంగా తనే స్వయంగా రోజువారీ దినచర్య లు తానే స్వతహాగా చేసుకొనేది, ఈ క్రమంలో శనివారం అర్ధరాత్రి సమయం లో కొంతమేర అనారోగ్యానికి గురైన శంఖుపల్లి చెన్నమ్మకు పల్స్ రేట్, బి.పి. లెవెల్ తగ్గిపోవ డంతో వెంటనే 108 ద్వారా కడప రిమ్స్ కు తరలించి వైద్యం చేస్తున్న తరుణంలో ఫలితం లేకపోయింది. చెన్నమ్మ మృతదేహాన్ని కమలాపురం తన మనవడి ఇంటికి తీసుకు రాగా , చెన్నమ్మ స్వగ్రామ పోరుమామిళ్ళ, బద్వేల్ ప్రాంత వాసులు, బంధువులు కమలాపురం లో నిర్వహించిన అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఈ విషయం తెలుసుకున్న పలువురు కమలాపురం నేతలు, రాజకీయ నాయకులు ఆదివారం వారం ఆమె భౌతికకాయాన్ని సందర్శించి నివాళు లర్పించారు. ఆదివారం ఉదయం మనువల్లు మనవరాళ్లు అంత్యక్రియలు నిర్వహించారు.

సత్ఫలితాలిస్తున్న బిందు, తుంపర సేద్యాలు

విశాలాంధ్ర-పులివెందుల: నేటి వ్యవసాయ రంగంలో బిందు, తుంపర సేద్యా లు సత్ఫలితాను అందిస్తున్నాయి. బావులు, గొట్టపు బోర్ల ద్వారా వ్యవసాయం సాగించిన రైతులు నేడు బిందు, తుంపర సేద్యాలను అలవాటు చేసుకున్నారు. పూర్తిగా యాంత్రిక జీవనం సాగిస్తున్న సగటు రైతు వాటిపైనే మక్కువ చూపుతు న్నారు. కాల గమనంలో వ్యవసాయంలో మార్పులు చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో తుంపర సేద్యం మెట్ట రైతుకు లాభం చేకూరుస్తోంది. నేటి పరిస్థితుల్లో రైతులందరూ తుంపర సేద్యం వైపే మొగ్గు చూపుతున్నారు. నేటి వ్యవసాయ రంగంలో వస్తున్న ఆధునిక పోకడలను రైతులు అనుకరిస్తున్నారు. వ్యవసాయం చేయడం, శ్రమతో ఎక్కువ దిగుబడి సాధించాలనే లక్ష్యంతో రైతులు ముందుకు వెళు తున్నారు. తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో పంటలు సాగు చేసేందుకు సూక్ష్మ తుంపర, బిందు సేద్యం ఎంతో దోహదపడుతోంది. సాగునీటి ఎద్దడి ఉండే ప్రాంతాల్లో బిందు, తుంపర సేద్యం వైపు రైతులు మక్కువ చూపుతున్నారు. ముఖ్యంగా మెట్ట ప్రాంతాల్లో తుంపర సేద్యం ద్వారా రైతులు అధిక లాభాలను ఆర్జించే అవకాశం ఉంది. రైతులను సేద్యం వైపు మళ్లించేందుకు ప్రభుత్వం కూడా రైతులు అందించి అందుకు సంబంధించిన పరికరాలను అందజేస్తోంది ఆరుతడి పంటలైన వేరుశనగ, బుడ్డ శనగ, మొక్కజొన్న, కందులు పెసర పత్తి కూరగాయలు ఆకు కూర పంటలను తుంపర సేద్యం ద్వారా విరివిగా వ్యవసాయ అధికారులు చెబుతున్నారు. డ్రిప్ విధానంలో తలలోని ప్రతి సాలుకు సన్నని పైపు అమర్చి ఒక్కో చుక్క నీరు మొక్క మొదలులో వదిలేలా చేయడం. పింకర్ల విధానంలో పెద్ద పైపులు వేసి నీటిని విరజి ముత్త పంటకు నీరు అందించడం వంటి విషయాలు మనం కళ్లారా చూస్తున్నాం. ఇదిలా ఉండగా ఇప్పుడు బావులను ఉపయోగించి పంటలను సాగు చేసుకునేవారు. కాలక్రమేనా కాల గమనంలో వ్యవసాయ రంగానికి సంబంధించి విప్లవాత్మకమైన మార్పులు చోటుచేసు కున్నాయి. పూర్తి యాంత్రిక జీవనం సాగిస్తున్న సగటు రైతును ఆధునిక పోకడల వైపు దృష్టి సారిం చేలా ప్రభుత్వాలు కృషి చేస్తు న్నాయి. ఇందులో భాగమే బిందు తుంపర సేద్యాలు అమలులోకి వచ్చాయని చెప్పవచ్చు. వ్యవసాయ రంగంలో రైతులకు ఎంతో తోడ్పాటును అందించిన బావులు చాలావరకు కనుమరుగయ్యా యని చెప్పవచ్చు. తుంపర సేద్యం లో భాగంగా స్ప్రింకర్లను ఏర్పాటు చేసుకునేం దుకు రైతులకు ఖర్చు కూడా తక్కువే అని చెప్పవచ్చు. ఎకరం భూమిలో పంట సాగు కోసం ప్రింకర్ల పైపులు కొను గోలు చేసేందుకు సుమారు ఐదువేల రూపా యల ఖర్చు వస్తున్నట్లు రైతులు చెబుతున్నారు పైపుల సైజులను బట్టి ఖర్చులోనూ తేడా ఉంటుందని రైతులు తెలిపారు. రైతులు కొనుగోలు చేసిన స్ప్రింగ్ కార్ల పైపులు హెడ్ వాల్వలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకుంటే ఎక్కువ రోజులు అవాంతరం లేకుండా పంటలకు అందించవచ్చని రైతులు చెబుతున్నారు. మొత్తం మీద ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం లవాత్మకమైన మార్పులు చోటు చేసుకున్న నేపథ్యంలో సేద్యం మెట్ట రైతుకు లాభం అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు.